మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :199 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 18-10-2026 పేజీలు 15 వేల 5/-

భార్యను గొంతు నులిమి చంపి.. ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్!



హరియాణా, అక్టోబర్ 17 : మీడియా టుడే

హరియాణాలోని గురుగ్రామ్‌లో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భార్యను గొంతు నులిమి హత్య చేసి, అనంతరం తాను ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్టోబర్ 15 గురుగ్రామ్ సెక్టార్ 68లోని ప్రముఖ ఎం3ఎం మెరీనా అపార్ట్‌మెంట్‌లో ఈ ఘటన జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మొహమ్మద్ అస్లాం (30), కేరళకు చెందిన ఫర్హానా (28) కొన్నేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరు గురుగ్రామ్ సెక్టార్ 68లో నివాసం ఉంటున్నారు. అస్లాం సెక్టార్ 58లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, ఫర్హానా గృహిణి. అక్టోబర్ 15న ఉదయం అస్లాం తన కంపెనీ సీనియర్ అధికారులకు ఒక ఇమెయిల్ పంపాడు. తాను బలవన్మరణానికి పాల్పడుతున్నానని, తన తండ్రికి, ఇంటి యజమానికి ఈ విషయాన్ని తెలియజేయాలని ఆ మెయిల్‌లో పేర్కొన్నాడు. కంపెనీ అధికారులు వెంటనే అప్రమత్తమై అపార్ట్‌మెంట్ యజమానికి, ఆపై పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా.. ఫర్హానా మృతదేహం నేలపై పడి ఉంది. మరో గదిలో అస్లాం ఫ్యాన్ హుక్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందం ఒక సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకుంది. భార్యను గొంతు నులిమి చంపిన తర్వాతే అస్లాం ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే వీరి మధ్య గొడవలకు గల అసలు కారణం ఏమిటనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

285 గ్రామాల్లో సర్వే పూర్తి, అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు

సర్వే కోసం మరో 400 రోవర్ల కొనుగోలు

వచ్చేనెల చివరి నాటికి మొదటి దశ సర్వే పూర్తి

పాలేరులో త్వరలో భూధార్ కార్డుల జారీ

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

భూ సర్వేపై అధికారులతో మంత్రి సమీక్ష



హైదరాబాద్, అక్టోబరు 17 : మీడియా టుడే

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించి.. ప్రతి కమతానికీ హద్దులు నిర్ణయించి యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి అన్నారు. ఇప్పటికే 285 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు చేసినట్లు వెల్లడించారు. భూ సర్వే పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పారదర్శకంగా సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వేపై మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,954 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలిదశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో జిల్లాకు 70 గ్రామాల చొప్పున రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయినట్లు తెలిపారు. నిజానికి రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. కాలక్రమేణా భూముల విభజనలు, సర్వే నంబర్ల ఉప విభాగాలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకుగాను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్ర రీ సర్వే చేపడుతున్నట్లు వివరించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే..

గతంలో భూముల కొలతలకు ఉపయోగించిన గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేపుల వంటి సంప్రదాయ పరికరాలకు స్వస్తి పలికి.. డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. వీటి ద్వారా భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడంతోపాటు సర్వే వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా చూడవచ్చని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తయిన తరువాత ప్రతి భూ కమతానికీ కచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబరుకూ భూధార్ కార్డు ఇస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూభారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. తెలంగాణలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉన్నాయని, ప్రస్తుతం వాటి సంఖ్య 2.29 కోట్లకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూధార్ కార్డులు ఇస్తామని చెప్పారు. తన సొంత నియోజకవర్గం పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో ఉన్న 665 ఎకరాల్లో వంద శాతం రీ సర్వే పూర్తి చేశామని, అక్కడ త్వరలోనే భూధార్ పట్టాల పంపిణీ చేపడతామని అన్నారు.

వరంగల్ నగరాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం

మంత్రి శ్రీధర్ బాబు



వరంగల్, అక్టోబరు 17: మీడియా టుడే

వరంగల్ నగరాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. త్వరలోనే వరంగల్ ఎయిర్ పోర్టును ప్రారంభిస్తామని వెల్లడించారు. శనివారం హనుమకొండలో ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ – ఎడిషన్ 10ఖ రన్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, GWMC కమిషనర్ పాల్గొన్నారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఫిట్‌నెస్, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ 10ఖను నిర్వహించారు. చీఽ నుంచి హయగ్రీవచారి మైదానం వరకు ఈ మారథాన్ కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. హనుమకొండలో ITటవర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. యువత మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. యువత ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5k,10k, 21kరన్ నిర్వహించడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

నువ్వు మోటార్లు నడిపి ఉంటే

వరంగల్‌కు కరువు ఎక్కడిది..

రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

హైద్రాబాద్, అక్టోబర్ 17మీడియా టుడే

రైతులను కానీ, ప్రజలను కానీ మీ సొవు మీరు సావండి అని రేవంత్ రెడ్డి అంటుండని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఏదైనా పైసలు పెట్టి కొనొచ్చు కానీ నీళ్లు కొంటమా..? నీళ్లను కొనలేము అంటున్నడు. మరి అంత ప్రాధాన్యత కలిగిన నీళ్ల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నావ్. నేను మొదటి నుంచి చెబుతున్నా.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని.. దానికి ఈ రూంలో ఉన్న జర్నలిస్టులే సాక్ష్యమన్నారు. పాపం చనిపోయిన మా పెద్ది సుదర్శన్ రెడ్డి కూడా పోరాడిండు. దేవాదులలో నీళ్లొస్తున్నాయి.. 10 మోటార్లు నడవాల్సిన చోట మూడే మోటార్లు ఎందుకు నడుపుతున్నవ్.. ఎల్‌నినో వస్తుందంటున్నరు..3 మోటార్లు ఎందుకు నడుపతున్నవ్.. 10 మోటార్లు నడుపు.. నీళ్లు ఎత్తు. వరంగల్ జిల్లాలోని రిజర్వాయర్లు నింపు.. చెరువులు నింపు అని నేను ఇక్కడ ప్రెస్‌మీట్‌లో మాట్లాడినా.. వరంగల్ పోయి మాట్లాడినా.. మా పెద్ది సుదర్శన్ రెడ్డి కూడా మాట్లాడారు. మా వరంగల్ జిల్లా నాయకులంతా మాట్లాడారు.. ఎత్తావా..? నువ్వు.. మరి ఆ రోజు నీళ్లు ఎందుకు ఎత్తలేదు.. చుక్క నీళ్లు రాగానే దేవాదులలో నీల్లు ఎత్తాలనే సోయి నీకు ఎందుకు లేదు. ఎల్‌నినో వస్తుందని ప్రపంచమంతా జాగ్రత్తపడుతుంటే నువ్వు ఎందుకు 10కి 10 మోటార్లు నడుపలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అని నేనడుగుతున్నా.. నువ్వు 10కి 10 మోటార్లు 24 గంటలు నడిపుంటే ఇవాళ వరంగల్‌కు కరువెక్కడిది అని హరీశ్ రావు అడిగారు. కేసీఆర్ ముందు చూపుతో సమ్మక్క బ్యారేజీని కట్టి కరువు కాలంలో సంవత్సరానికి 300 రోజులు దేవాదుల నీళ్లెత్తడానికి అనుకూలంగా ఆ ప్రాజెక్టు మేం నిర్మించినం కదా..300 రోజులు ఎత్తే అవకాశముంటే.. నువ్వు నీళ్లు వదిలిపెట్టివవు.. నువ్వు వదిలిపెడితే చంద్రబాబు ఒడిసిపట్టిండు. పట్టిసీమ ద్వారా ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో క్రాప్ హాలీడే లేదు.. కరువు లేదు.. అంతేకాదు తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఆంధ్రప్రదేశ్‌లో నమోదైంది.. తెలంగాణలో 12-13 శాతం ఉంటే.. ఏపీలో 25 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. కానీ అక్కడ క్రాప్ హాలీడే లేదు.. పంటలు



పండుతున్నయ్.. నీకు ఆంధ్రప్రదేశ్ కంటే వర్షాలు ఎక్కువ పడ్డా నీ చేతకాని తనం.. తెలివితక్కువ తనం వల్ల లేని కరువును ఇవాళ తెలంగాణ ప్రజల నెత్తిన రుద్దినవ్ నువ్వు అన్నారు.

విద్యార్థులు మళ్లీ ప్రశ్నించకుండా

కుట్ర జరుగుతోంది : రాహుల్

ఢిల్లీ,అక్టోబరు 17: మీడియా టుడే




ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంతకుముందు విద్యార్థులతో ఆయన మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు. తమపై పోలీసులు లైంగిక దాడికి పాల్పడ్డారని, దుస్తులు లాగడం, ప్రైవేట్ భాగాలను తాకడం వంటివి చేశారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పారని రాహుల్ తెలిపారు. వారితో పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులు, మహిళలపై ఢిల్లీ పోలీసుల దాడులు సిగ్గుచేటు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు కుట్ర జరుగుతోంది. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా పోలీసులు దాడులు చేస్తున్నట్లు ఉంది. అధికారం కోల్పోయిన రోజు తమ ఇష్టారాజ్యానికి తెరపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తెలుసు. మోదీ, షా భయం పోలీసుల చర్యల్లో హింసగా ప్రతిబింబిస్తోంది. దేశ యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పు' అని రాహుల్ పేర్కొన్నారు.

బంగారు గొలుసు కోసం స్నేహితుడి హత్య

ఢిల్లీ,అక్టోబరు 17: మీడియా టుడే

మహారాష్ట్రలోని థానేలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి, బైక్ కొనుగోలు చేసేందుకు ఇద్దరు మైనర్ బాలురు అత్యంత క్రూరంగా తమ ప్రాణ స్నేహితుడినే కడతేర్చారు. బంగారు గొలుసు కోసం 17 ఏళ్ల యువకుడిని దారుణంగా హత్య చేసి.. ఆపై శవాన్ని దహనం చేశారు. ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం థానేలోని ఆజాద్ నగర్‌కు చెందిన ప్రజ్యోత్ కాంబ్లే అనే యువకుడు సెప్టెంబర్ 24న సాయంత్రంలో దృశ్యమయ్యాడు.

కేంద్రం తక్షణ సాయం అందించాలి: మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్టోబర్ 17: మీడియా టుడే

తెలంగాణలో కరవు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తుమ్మల.. రాష్ట్రంలోని 315 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని వివరించారు. కరవు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అండగా నిలవాలని, సూక్ష్మ సేద్యం, మధ్యంతర పంటల విత్తనాల కోసం అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. మొక్కజొన్న, జొన్న సహా ప్రధాన పంటలను కనీస మద్దతు ధరతో 100 శాతం కొనుగోలు చేయాలని సూచించారు. ధరల మద్దతు పథకం కింద కొనుగోళ్లకు విధించిన 25 శాతం పరిమితిని తొలగించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించి రైతులపై ఆర్థిక భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. కరవు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక భరోసా అందించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో కరవు ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. కేవలం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సరిపోదని, రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు పంటల కొనుగోలుపై స్పష్టమైన భరోసా కల్పించాలని కేంద్రాన్ని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, తెలంగాణలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు 'ఖేత్ బచావో అభియాన్' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలను గుర్తించి, రైతులకు అవసరమైన సహాయం అందించే అంశాలపై దృష్టి సారించనున్నారు.

రాత్రి నూడుల్స్ తిన్నారు.. తెల్లారేసరికి విగతజీవులుగా మారారు


నోయిడా,అక్టోబర్ 17: మీడియా టుడే

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో శనివారం ముగ్గురు పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఒకే కుటుంబంలోని ఐదుగురు సభ్యులూ మరణించటంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. వీరు ముందు రోజు రాత్రి నూడుల్స్ తిని నిద్రపోయారని, తెల్లారేసరికి ఇలా విగతజీవులుగా మారారని స్థానికులు తెలిపారు. దీంతో ఫుడ్ పాయిజన్ కారణంగా ఈ ఐదుగురు మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులను మహేశ్ (37), ఆయన భార్య లలిత(35), పిల్లలు లడ్డు(11), మిష్టి(7), సాక్షాత్(3)గా గుర్తించారు. కాగా ఇంకా వీరి మరణాలకు గల కారణాలు తెలియలేదు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ కుటుంబం తిన్న ఆహార పదార్థాలను పరీక్షిస్తున్నారు.

నితీశ్ కోసం 9 మందిని చంపించా

జేడీయూ ఎమ్మెల్యే అనంత్

బిహార్,అక్టోబర్ 17: మీడియా టుడే



జేడీయూ ఎమ్మెల్యే అనంత్ కుమార్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్ కోసం తాను 9 మందిని చంపించానని ఆయన చెప్పారు. బిహార్‌లో రానున్న మండలి ఎన్నికల్లో తన ప్రత్యర్థి నీరజ్ కుమార్‌ను నిలబెట్టడంతో పార్టీ నాయకత్వంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నీరజ్‌పై విమర్శలు చేస్తూ ఆ వ్యాఖ్యలు చేశారు. 'నితీశ్‌కు, నాకు మధ్య చాలా కాలంగా సంబంధం ఉంది. ఆయనకు సాయం చేసేందుకు 9 మందిని నేను హత్య చేయించా. కష్టకాలంలో నితీశ్ వెంట ఉన్నాను. రాజకీయంగా నిలదొక్కుకునే సమయంలో ఆయనకు అండగా నిలిచాను' అని అనంత్ ఓ వార్తా సంస్థతో అన్నారు. అలాగే, నీరజ్‌పైనా విమర్శలు గుప్పించారు. తనకు ఏ వ్యక్తితో అభిప్రాయ భేదాలు ఉన్నాయో, ఆ వ్యక్తికి పార్టీ నామినేట్ చేయడం కరెక్టు కాదన్నారు. కాగా.. తాను చేసిన వ్యాఖ్యలపై అనంత్ యూటర్న్ తీసుకున్నారు. వాస్తవానికి మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ హయాంలో తన సహాయకులు 9 మంది హత్యకు గురయ్యారని ఆయన ఆరోపించారు. నితీశ్ కుమార్ వైపు మొగ్గు చూపడంతో తన 9 మంది సహాయకులను లాలు హత్య చేయించారని చెప్పారు.

ఆర్జేడీ మండిపాటు..

అనంత్ వ్యాఖ్యలపై లాలు నేతత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) స్పందించింది. రాజకీయ నేరాలు చేసినట్లు అనంత్ వ్యాఖ్యలు రుజువు చేస్తున్నాయని ఆ పార్టీ నేత శక్తి సింగ్ యాదవ్ అన్నారు. 'నితీశ్ కుమార్ కోసం 9 హత్యలు చేయించినట్లు అనంత్ ఒప్పుకున్నారు. నితీశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ హత్యలు జరిగాయి. తర్వాత కేంద్రం, రాష్ట్ర నాయకత్వం నుంచి ఒత్తిడి కారణంగా అనంత్ తన వ్యాఖ్యలపై యూ టర్న్ తీసుకున్నారు. బిహార్‌లో కరడుగట్టిన నేరగాళ్లతో చేతులు కలిపి నితీశ్ అధికారంలోకి వచ్చారన్నది వాస్తవం కాదా?' అని శక్తి సింగ్ యాదవ్ వ్యాఖ్యానించారు.

జేడీయూ దూరం..

అనంత్ కుమార్ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని, అవి ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలని జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ అన్నారు. అనంత్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. నితీశ్ రాజకీయ జీవితంలో ఎలాంటి మరకలు లేవని ఆయన అన్నారు. నేరస్తులతో నితీశ్ ఎప్పుడూ చేతులు కలపలేదని, హింసకు పాల్పడలేదని పేర్కొన్నారు.

హైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి..

పాతికేళ్లుగా కమలం పార్టీకి అంకిత సేవలు.. ఎమ్మెల్సీ టికెట్‌పై ఆశలు

విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం.. ఓటరు నమోదులో విస్తృత ప్రచారం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17
హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈసారి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున ఎమ్మెల్సీ బరిలో నిలిచే ఆశావహుల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. పాతికేళ్లుగా పార్టీ జెండా మోస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు ఈసారి అవకాశం దక్కుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది.

పాతికేళ్ల అంకితభావం.. పార్టీ విధేయత
రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి దాదాపు 25 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతూ వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థాగత బలోపేతానికి శ్రమించారని ఆయన సన్నిహితులు గుర్తుచేస్తున్నారు. పదవుల కోసం కాకుండా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసిన ఆయనకు ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని మద్దతుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యారంగ అనుభవమే ప్రధాన బలం
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వానికే ప్రాధాన్యం ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జాగృతి విద్యాసంస్థల చైర్మన్‌గా కొనసాగుతున్న డాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పష్టమైన అవగాహన ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉన్నత చదువులు పూర్తిచేసినా ఉద్యోగాలు దొరక్క ఇబ్బందులు పడుతున్న యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, ప్రైవేటు రంగా ఉద్యోగుల సమస్యలను శాసనమండలి వేదికగా గొంతుకై వినిపించగల నాయకత్వం అవసరమని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకున్న విద్యారంగ అనుబంధం అభ్యర్థిత్వానికి కలిసొచ్చే అంశంగా మారనుంది.

ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమైన ప్రక్రియ. అర్హులైన పట్టభద్రులు ప్రతీ ఒక్కరూ ఓటర్లుగా నమోదయ్యేలా అవగాహన కల్పించే కార్యక్రమాల్లో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు.



విద్యావంతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను శాసనసభల్లో వినిపించే సరైన ప్రతినిధిని ఎన్నుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

అధిష్ఠానం నిర్ణయంపైనే ఉత్కంఠ
పార్టీకి పాతికేళ్ల సేవలు, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు, విద్యారంగంతో సుదీర్ఘ అనుబంధం వంటి అంశాలు డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డికి అనుకూలించే అవకాశాలు ఉన్నప్పటికీ, బీజేపీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అభ్యర్థి ఎంపికలో పార్టీ విధేయత, ప్రజల్లో గుర్తింపు, పట్టభద్రులతో సంబంధాలు మరియు గెలుపు అవకాశాలు కీలక ప్రమాణాలుగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో పాతికేళ్ల ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్సీ టికెట్ తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి.

వ్యాపార సముదాయాల్లో పార్కింగ్ తప్పనిసరి

రోడ్లపై పశువులు వదిలితే యజమానులకు జరిమానా - ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. వీడీసీల ఇసుక వేలం సహించేది లేదు

భూభారతి', 'ప్రజావాణి' దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల



నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 17, 2026
పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. వ్యాపార సముదాయాలకు తప్పనిసరిగా పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లపై ఆక్రమణలు, పశువుల సంచారం, ఇసుక అక్రమ రవాణా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ సదుపాయం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వ్యాపార సముదాయాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై పశువులను వదిలే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల కారణంగా ప్రమాదాలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే యజమానులకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్లు'గా గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదకరంగా భారీ వాహనాలను నిలిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల నిర్మాణ పనులకు కూడా నిబంధనలకు అనుగుణంగానే ఇసుకను వినియోగించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీలు (వీడీసీ) ఇసుక వేలం నిర్వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వీడీసీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం: ఎస్పీ
జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ కేసుల్లో బాధితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో గంజాయి సాగు, విక్రయాలను అరికడుతున్నామని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. నంతరం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'భూభారతి', 'సీఎం ప్రజావాణి'లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్రా రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్


పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం
బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు..చెరువుల కట్ట వద్ద బతుకమ్మ ఘాట్ మెట్ల వద్ద కాకుండా ఇతర ప్రాంతాల్లో చెరువు వైపు భారీ కేడ్లు , లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు .. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పరిశీలించారు.. సుందరీకరణ పనుల్లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు..ఎల్లమ్మ చెరు కట్టపై నూతనంగా నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ పనులు పరిశీలించారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి , వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,ఆర్డీవో రామ్మూర్తి,కౌన్సిలర్లు, ముఖ్య నేతలు ఇతర అధికారులు అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌బతుకమ్మ పండుగ హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద మహిళలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం..పండగ ను కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకోవాలిహుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు పర్యాటక కేంద్రంగా ,గ్లాస్ బ్రిడ్జి , కప్ప గుట్ట పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం..అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏరిస్తూ చేస్తున్నాం..క్రీడా పరంగా అభివృద్ధి చేస్తూ కబడ్డీ అకాడమీ మంజూరు చేయడం జరిగిందిహుస్నాబాద్ కి స్విమ్మింగ్ పూల్ జీవో వస్తుందిమల్లె చెట్టు చౌరస్తా నుండి రోడ్డు అభివృద్ధి జరుగుతుంది..కొత్తపల్లి నుండి హుస్నాబాద్ , హుస్నాబాద్ జనగాం ఫోర్ లైన్ రోడ్డు అభివృద్ధి చేస్తున్నాంకోహెడ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మితమవుతుంది..శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల వచ్చింది భవనాలు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి250 పడకల ఆసుపత్రి వేగంగా నిర్మితమవుతుంది..చిగురు మామిడి లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఎలుకతుర్తి లో ఐఐటీ బ్రాంచ్ వస్తుంది..వంగర లో నవోదయ స్కూల్ రాబోతుంది..సైదాపూర్ కి ఇంకో పబ్లిక్ స్కూల్ వస్తుంది.. అక్కన్న పేట కి ప్రతిపాదన చేయడం జరిగింది..వైఎస్సార్ హయాంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ ప్రారంభం అయింది..ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయికాలువల భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి..కాలువల భూసేకరణ తరువాత కాలువల పనులు ప్రారంభం అవుతాయి. .వీ= ప్యాకేజీ కింద పనులు ప్రారంభం అవుతాయి..ఇరిగేషన్ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం.. ఆర్డీవో కార్యాలయం పెండింగ్ పనులు పూర్తి చేస్తున్నాం..అక్కన్న పేట, ఎలకతుర్తి ఎమ్మార్వో కార్యాలయాలు మంజూరు అయ్యాయి..విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా పంట పూర్తయ్యే వరకు రాత్రి పూట కూడా కరెంట్ ఇవ్వడం జరుగుతుందిపంటలు ఎండిపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది..ఇప్పుడున్న నీళ్లు వచ్చే వేసవి కాలంలో తాగునీటికి ఉపయోగించుకోవాలి.. కరువు తెలంగాణ కి పరిమితం కాలేదు.. ప్రపంచ వ్యాప్తంగా కరువు ఉందిముఖ్యమంత్రి గారు నీళ్ళు ,విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నారుఈ సీజన్ లో వరి వాయిదా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం..వాతావరణ పరిస్థితుల్లో ఇబ్బందులు కాకుండా ఉండడానికి ఈ సీజన్ లో వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పున్న మాదిరి పంటలు వేయాలిఈ సమయంలో రాజకీయాలు వద్దు.. రైతులకు అండగా ఉందాం..ర్షం పడిన పడకపోయినా ప్రకృతి వైపరీత్యం..చలికాలంలో ఇంత వేడిగా ఉంది.. ఎల్ నినో ప్రభావం తో ఎలా ఎదుర్కోవాలని కేబినెట్ లో చర్చించడం జరిగింది..పల్లె పల్లెకు పొన్నం అన్న కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి



చేస్తున్నాం.హుస్నాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంచుతాం..గెలిచిన వారందరూ రాజకీయంగా సహకరించాలి10 సంవత్సరాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూం లు ఇచ్చారు.. ఈ ఒక్క సంవత్సరం నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.గుడిసెలకు మొదట ప్రాధాన్యత గా ఇళ్లు ఇవ్వడం జరిగింది..నిష్పక్షపాతంగా అర్హత ఉన్న వారందరికీ ఇల్లు ఇస్తున్నాం..ఒక ములకనూరు లో మానవ హక్కులు కేసు వేస్తే తప్పు గత 10 ఏళ్లలో 200 ఇల్లు కట్టలేదు.. మేము ఒకే ఏడాది లో 3500 ఇల్లు కట్టాం ..టౌన్ లో 500 ఇల్లు ఇచ్చాం..హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కి పరిమితం కాలేదు..కొత్త చెరువు ,పల్లె చెరువు అభివృద్ధి చేస్తున్నాం..ఎక్కడ భూమి కబ్జా అయినా ఊరుకునేది లేదు..ప్రఎక్కడ కబ్జా అయినా భుత్వ అధికారులకు పిర్యాదు చేయవచ్చు..ప్రభుత్వ భూములు కాపాడే బాధ్యత మాదిహుస్నాబాద్ లో స్టేడియం కావాల్సి ఉంది..ఇంకా చాలా అభివృద్ది కార్యక్రమాలు చేయాల్సి ఉంది..ఆరేపల్లి చెరువు దగ్గర కూడా బతుకమ్మలు వేస్తారు.. అక్కడ కూడా ఏర్పాట్లు చేస్తున్నాంఘర్షణ వాతావరణం లేకుండా విజ్ఞాపన పరంగా పూర్తి చేస్తున్నాం..

పోలీస్ పతాక దినోత్సవం 2026 సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- తెలంగాణ రాష్ట్ర పోలీస్ పోలీస్ పతాక దినోత్సవం 2026 సందర్బంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు - తెలంగాణ రాష్ట్ర పోలీస్



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 17:
ప్రియమైన విద్యార్థులారా,విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ సిబ్బంది స్మరణార్థం, అక్టోబర్ 21వ తేదీని "పోలీస్ పతాక దినోత్సవం"గా పాటిస్తారు. ఈ సంద ర్భంగా, పోలీస్ సిబ్బంది త్యాగాలను గౌరవించడం, సృజనాత్మకతను ప్రోత్సహించడం, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించడం, మరియు పోలీసులకు, ప్రజలకు మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ వివిధ పోటీలను నిర్వహిస్తోంది.కింది పోటీలలో పాల్గొనవలసిందిగా విద్యార్థులకు ఆహ్వానం(1): విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాస రచన పోటీ(2): అర్హులైన అభ్యర్థులు: 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు ఆపైన(3): భాషలు: ఇంగ్లీష్, తెలుగు మరియు ఉర్దూవిధానం: ఆన్‌లైన్‌చివరి తేదీ: 28-10-2026లివ్యాస నిడివి: 500 పదాలకు మించకూడదుకేటగిరీ 1: ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులులికింది అంశాల్లో ఏదైనా ఒక అంశాన్ని ఎంచుకోండి:సైబర్ నేరాల నివారణలో పౌరులు మరియు పోలీసుల పాత్ర.డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండగలరు?కేటగిరీ 2: డిగ్రీ మరియు అంతకంటే పై స్థాయిలిఏదైనా ఒక అంశాన్ని ఎంచుకోండి:సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.పోటీలో పాల్గొనాలి అంటే నమోదు చేయాల్సిన లింక్: టశీటీఎం.ప్త్రశ్రీవ్/నివఖఖంఎెఔబ5ూఖీఔ...మీ పేరు, విద్యా వివరాలు మరియు ఇతర అవసరమైన సమాచారాన్ని నమోదు చేయండి.మీకు నచ్చిన భాషలో, కాగితంపై మీ వ్యాసాన్ని రాయండి.ఆ వ్యాసాన్ని చిత్రం (అఝెుస్త్రవ) లేదా ౯ాణఖీ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేసి, ఆన్‌లైన్‌లో సమర్పించండి .బహుమతులు మరియు గుర్తింపువిద్యార్థుల కోసం నిర్వహించే ఈ వ్యాస రచన పోటీలో, ప్రతి జిల్లా నుండి, మూడు భాషలలో విజేతలకు మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు అందజేయబడతాయి. స్థానిక ప్రముఖ నాయకులు మరియు విశిష్ట వ్యక్తులు పాల్గొనే కార్యక్రమాలలో ఈ బహుమతులు మరియు జ్ఞాపికలను అందజేస్తారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

సోయం బ్రదర్స్ సామాజిక సేవ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17
సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో శనివారం రోజున డప్పు కళాకారుల బృందానికి కీర్తిశేషులు తండ్రి సోయం బిక్షపతి జ్ఞాపకార్థంగా కళాకారుల బృందానికి సోయం బ్రదర్స్ అయినా సోయం రాంబాబు సోయం రమేష్ సోయం భాను ప్రసాద్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 15 జతల డప్పులు మరియు 15 జతల డ్రస్సులు విరాళంగా అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అయిన రాయిశెట్టి చంద్రయ్య,రాయిశెట్టి తిరుపతి, శ్రీనివాస్, మచ్చయ్య, కుమార్, ఆనందం, సంపత్, సదానందం, రమేష్ మరియు వారి కళాబృందం పాల్గొనడం జరిగింది

ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి.. ఎన్నికల అధికారులు రాజీనామా చేయాలి

చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద కాంగ్రెస్ భారీ తిరంగా ర్యాలీ

వి. హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె రోహిత్ డిమాండ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 17



హైదరాబాద్,ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పత్తర్‌ఘాట్ నుండి చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వరకు భారీ 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని "రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి", "ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోతె రోహిత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు నాయకత్వంలో సుమారు నూట యాభై మందికి పైగా కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఓటర్ల తొలగింపునకు కారణమవుతున్న ప్రత్యేక తీవ్రమైన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు బాధ్యులైన ఎన్నికల అధికారులందరూ వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దిడ్డి రాంబాబు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాపాడేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీ వేదికగా సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని, ఆయన పోరాటానికి మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఓటు చోరీని అరికట్టేంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగేది లేదని నాయకులు స్పష్టం చేశారు.

అంబులెన్స్‌లోనే ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

కుభీర్ అక్టోబర్ 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో అంబులెన్స్‌లోనే ప్రసవం చేయించి తల్లీబిడ్డ ప్రాణాలను కాపాడారు.నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సిర్పెల్లి తండా-1 గ్రామానికి చెందిన సుహాసిని అనే మహిళకు శనివారం ఉదయం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకుని గర్భిణిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించడం ప్రారంభించారు.అయితే, ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మిర్జాపూర్ గ్రామ సమీపానికి చేరుకోగానే సుహాసినికి పురిటి నొప్పులు తీవ్రం కావడంతో ప్రసవం జరిగే పరిస్థితిని ఇఎంటీ సాయిప్రసాద్ గుర్తించారు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌లోనే ప్రసవం చేయించారు. అనంతరం తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు నిర్ధారించారు.ఆపద సమయంలో సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా ప్రసవం చేయించిన 108 అంబులెన్స్ సిబ్బంది సాయిప్రసాద్, పైలట్ సోన్బా సేవలను కుటుంబ సభ్యులు అభినందించారు. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది అందించిన సేవల పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

మద్ది కాయల ఓంకార్‌కు తెలంగాణ రైతు సంఘం ఘన నివాళి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్,అక్టోబర్ 18:
తెలంగాణ రైతాంగ ఉద్యమనేత మద్ది కాయల ఓంకార్ 18వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. వరంగల్ నగరంలోని అబ్బనికుంట తెలంగాణ రైతు భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మద్ది కాయల ఓంకార్ రైతాంగ ఉద్యమాలను నిర్మించి,ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేల ఎకరాల పోడు భూములను పేద రైతులకు పంచి, సాగులోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే నేటికీ రైతాంగ ఉద్యమాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఓంకార్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ,రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని,రైతుల ఐక్యత కోసం తెలంగాణ రైతు సంఘం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి సిర్ల రవీందర్, ఉపాధ్యక్షుడు ఊరటి హంసల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోకిడ పీరయ్య, సోమిడి సాంబయ్య,బి. రవీందర్,పి. పైడి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పిస్తున్న కోర్సులు

నడిగూడెం, అక్టోబర్ 17. మీడియా టుడే:



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు స్వయం ఉపాధి కల్పించేందుకు పలు కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్సుల్లో శిక్షణ పొందుతూ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని దసరా సెలవుల్లో అమలు చేస్తూ విద్యార్థులు ఉపాధి కోర్సులు ఉపయోగించుకునేలా శిక్షణ ఇస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ ఒకవైపు చదువుకుంటూ మరోవైపు ఉపాధి అవకాశాలను పొందేందుకు ఇంటర్న్ షిప్ ఉపయోగపడుతుందన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు ఒకేషనల్ ట్రైనర్ రమాదేవి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు మంచిగా ఉంటుందని విద్యార్థులకు సూచిస్తున్నారు. రమాదేవి విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్నెస్ అంశాలపై అవగాహన పెంపొందిస్తున్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తి తో శిక్షణకు హాజరై అవగాహన పెంపొందించుకుంటున్నారు.

మీర్‌పేట్ ప్రశాంతి హిల్స్‌లో నూతన కబడ్డీ గ్రౌండ్ ప్రారంభం

క్రీడాకారిణులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపిన

ఎమ్మెల్యే సబితాఎ ఇంద్రారెడ్డి



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 17 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ ప్రశాంతి హిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కబడ్డీ మైదానాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మైదానంలో ఉన్న మహిళా కబడ్డీ క్రీడాకారిణులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా కరచాలనం చేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు జట్టు స్ఫూర్తిని అలవర్చుతాయని పేర్కొన్నారు.స్థానికంగా క్రీడా మైదానాలు అందుబాటులోకి రావడం వల్ల క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇలాంటి సదుపాయాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ నగర్‌లో ఘనంగా దేవి నవరాత్రుల పూజలు

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సామిడి గోపాల్ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)

అక్టోబర్ 17 న్యూస్





ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలోని లెనిన్ నగర్‌లో అరకటిక సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అరకటిక సంఘం అధ్యక్షులు వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు నక్క బాలకృష్ణ, టిట్ల కృష్ణ, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు వరికుప్పల శివ, రాష్ట్ర నాయకులు సార్ల రవి, రాకేష్, చెర్రీ బాలరాజ్, బాగువన్‌తో పాటు సంఘం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

కొమ్మాల గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,అక్టోబర్ 17

కొమ్మాల గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, ప్రజా గ్రంథాలయం, యువజన సంఘాల సహకారంతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డీజే పాటలతో పాటు ఉయ్యాల పాటలు, కోలాటాలు, నృత్యాలు నిర్వహించి, ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేయనున్నారు. 15 ఏళ్లలోపు చిన్నారులకు పాటలు, డ్యాన్స్, మిమిక్రీ, స్టాండప్ కామెడీ పోటీలు నిర్వహించనున్నారు.ఆసక్తిగల చిన్నారులు మండల రాజు (99632 05682), తాళ్లపెల్లి సతీష్ (88972 48427)లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. జానపద కళలు,సంప్రదాయాలను కాపాడే ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఏపూరి ఎర్ర సూర్యుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 18 వ వర్ధంతి



సూర్యాపేట, అక్టోబర్ 17. మీడియా టుడే

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు. ఏపూరి ఎర్ర సూర్యుడు ఎం సిపిఐ వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే 18వ వర్ధంతిని కామ్రేడ్ యస్ కె నజీర్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో అమరజీవి తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ. .ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడి ఆ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచిన చరిత్ర ఓంకార్ గారిది ఐదుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రాష్ట్ర ప్రజల సమస్యల గురించి రెండున్నర గంటలు అనార్ధళంగా మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆదివాసుల హక్కుల కోసం అనగారిన కులాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, తాను మరణించేంతవరకు సామాజిక న్యాయం కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లింగంపల్లి పంచాయతీ రాజ్, చందుపట్ల పవన్ కళ్యాణ్, నాయకులు గోపగాని లింగయ్య, వైభవ్, బండి శబరి, లక్ష్మణ్, శ్రీను, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా డీజే సినన్న నియామకం

నూతన బాధ్యతలు చేపట్టనున్న డీజే సినన్నకు పలువురి హృదయపూర్వక శుభాకాంక్షలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 17 న్యూస్ :

రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డీజే సినన్న గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఆయనకు బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా డీజే సినన్న గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గిరిజన సమాజ అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు, విద్య, ఉపాధి, సంక్షేమం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.అలాగే, పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తూ, ఎస్టీ మోర్చా కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గిరిజనుల సమస్యలను సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని పలువురు అభిప్రాయపడ్డారు.రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డీజే సినన్న గారికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన రాజకీయ ప్రస్థానం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు.

హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యకు ఘనంగా నివాళులు!!



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య 94 వ జయంతి సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, బీఎస్పీ పార్టీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఆయన ప్రజల మనిషి , బహుజనుల నాయకుడని కొరియాడారు. బొమ్మన పల్లె సర్పంచ్ గా 21 సంవత్సరాలు, ఇందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా 4, పర్యాయాలు గెలిచి అన్ని వర్గాలకు కృషి చేయడం జరిగింది. ఆయనను పేదల ఆశాజ్యోతి గా ఇక్కడి ప్రజలు స్మరించుకుంటారు. అసెంబ్లీకి ఆటోలో, బస్సుల లో వెళ్లిన సాధారణ ఎమ్మెల్యేగా ప్రజలు స్మరించుకుంటారు. ఆయన చరిత్రలో ఒక పేజీ సృష్టించుకున్నాడని తెలియజేయడం జరుగుతుంది. గౌరవెల్లి ప్రాజెక్టు ,వరద కాలువ కొట్లాడిన వ్యక్తి అని దేశిని చిన్న మల్లయ్య అని బ్రూ× నాయకులు కోయడ కొమరయ్య మాట్లాడారు. నిజాయితీకి , క్రమశిక్షణకు దేశిని చిన్న మల్లయ్య మారుపేరని, ప్రస్తుత రాజకీయాలలో అయినలాంటి వారిని చూడలేమని కౌన్సిలర్ గాదపాక రవీందర్ మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, గౌడ సంఘం నాయకులు మార్క అనిల్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మించిన గద్దె వద్ద వెంటనే దేశిని చిన్న మల్లయ్య విగ్రహం ప్రతిస్థాపించాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ 95వ జయంతి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పరిచే ఆయన విగ్రహం వద్ద వచ్చే సంవత్సరం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి చేయాలని జరిగింది. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గాదపాక రవీందర్, సిపిఐ నాయకులు కోయడ కొమరయ్య, అక్బర్ , పాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్క అనిల్ గౌడ్, గంపల శ్రీనివాస్, పరుశురాములు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గడిపే కొమురయ్య, బుర్ర వెంకన్న గౌడ్, బిఎస్పీ పార్టీ అధ్యక్షులు వెలుపుల రాజు, మొగిలిపాక శీను, మేదర సంఘం నాయకులు ప్రతాపగిరి శ్రీనివాస్, పాలెపూ కనకయ్య, పోలోజు సదానందం, సుంకరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అడెల్లి గంగనీళ్ల జాతరకు పోలీసుల భారీ బందోబస్తు

నిర్మల్ అక్టోబర్ 17 మీడియా టుడే

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామ సమీపంలోని గోదావరి నది వద్ద నిర్వహించనున్న అడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతరకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 250 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.జాతర బందోబస్తు విధులకు కేటాయించిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక బ్రీఫింగ్ సమావేశం నిర్వహించి, విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. భక్తుల రద్దీని నియంత్రించడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, గోదావరి నది పరిసరాల్లో భద్రతను పర్యవేక్షించడం, అవాంఛనీయ ఘటనలను నివారించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, భక్తులు క్రమపద్ధతిలో ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రతి పోలీసు అధికారి తనకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.గంగ నీళ్ళు జాతర సందర్భంగా గోదావరి నదిలో స్నానం చేసేందుకు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, నీటి లోతు తెలియని ప్రదేశాల్లో స్నానాలు చేయకూడదని హెచ్చరించారు. మద్యం సేవించి నదిలోకి దిగడం ప్రమాదకరమని, పోలీసు సిబ్బంది సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.రద్దీ ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణతో ముందుకు సాగాలని, చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే భక్తులు తమ నగలు, నగదు, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను పోలీసులు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని,



రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. భక్తులందరూ పోలీసులకు సహకరిస్తూ భద్రతా సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతల అక్రోషం పట్టని నీటిపారుదల శాఖ మంత్రి

శానంపూడి సైదిరెడ్డి మాజీ ఎం ఎల్ ఎ హుజుర్ నగర్.




సూర్యాపేట / మఠశీపల్లి, అక్టోబర్ 17. మీడియా టుడే : మఠంపల్లి మండలం భీల్యానాయక్ తండ గ్రామంలో మాజీ సర్పంచ్ కోటా నాయక్ ఆధ్వర్యంలో ఎండిన పంటలను, రైతుల గోసలు కళ్లారా చూసినా మాజీ ఏం ఎల్ ఎ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం లోని నీటిపారుదల శాఖ మంత్రి ఉన్న నియోజకవర్గం లో ప్రభుత్వానికి, అధికారులకు మధ్య సమన్వయ లోపం వలన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వ నియంతృత్వ పోకడవలన రైతులు తమ పంటలకు సాగునీరు, కరెంట్ అనేది ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. దయచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి విన్నవిస్తున్నాను. రైతులకు ఇప్పటికైనా నీటి షెడ్యూల్ ను విడుదల చేసి, అలాగే కాంగ్రెస్ ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ని అందించి చేతికి వచ్చిన పంటలను, నష్టాలలో ఉన్న రైతులను కాపాడాలని కోరుకుంటున్నాను. కాని పక్షాన బి జె పి పార్టీ తరుపున ఉద్యమం చేస్తాం.దసరా పండుగకు ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి – మంత్రి పొన్నం ప్రభాకర్‌దసరా రద్దీకి అనుగుణంగా 7 వేల ప్రత్యేక బస్సుల నిర్వహణపిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం బతుకమ్మ, దసరా నేపథ్యంలో మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలిక్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలిలితిరుగు ప్రయాణంలోనూ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పండుగల నేపథ్యంలో ఆర్టీసీ చేపట్టిన ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై మంత్రి ఎప్పటికప్పుడు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, రీజినల్ మేనేజర్లు (ఆర్ఎంలు), ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఈ మూడు రోజులు బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. ఏయే మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందో ఎప్పటికప్పుడు గుర్తించి, ఆయా రూట్లలో అదనపు బస్సులను నడిపేలా ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు.దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక బస్సుల నిర్వహణ చేపట్టామని, ఇప్పటివరకు బస్సుల నిర్వహణవిజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్‌స్టేషన్లలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులకు బస్సుల లభ్యత, రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.బస్‌స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించాలని, రద్దీ నియంత్రణలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.దసరా పండుగ ముగిసిన అనంతరం ప్రయాణికులు ఒకేసారి తిరుగు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున, ఆ రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితులు రాకుండా అవసరమైన రూట్లలో అదనపు బస్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్టీసీ ఎండీ నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని మంత్రి స్పష్టం చేశారు.పండుగల సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకునేందుకు సొంత ఊళ్లకు వెళ్తున్న నేపథ్యంలో, వారి ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆర్టీసీ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

బాధ్యతాయుతంగా ఆధార్ సేవలు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాదు అక్టోబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి):

ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలన్నా ,బ్యాంక్ తదితర ఏ సర్వీసులైనా పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి అని అలాంటి సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు తెచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సిబ్బందికి సూచించారు. రాష్ట్రంలో ఒక హైదారాబాద్ మహా నగరంలో ఉండే ఆధార్ సేవలను తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలకు వికేంద్రీకరించినట్లు ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఇది ఈ రోజు ప్రారంభించామని ఇది జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.నిజామాబాద్ నగరంలోని వర్నిరోడ్ లో గల కోటగల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం పక్కన మున్నూరుకాపు సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని శనివారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యతగా బాధ్యతాయుతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని ఆమె ఆధార్ సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు.ప్రజలు, వృద్ధులు, మహిళలు విద్యార్థులు, గ్రామీణ ప్రాంతాల వారికి ఆధార్ సేవలను బాధ్యతా యుతంగా అందించాలని తెలిపారు. ఎవరైనా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో నకిలీ ఆధార్ నమోదుకు ప్రయత్నించినప్పుడు గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజూ ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఆధార్



కేంద్రం పని చేస్తుందన్నారు.ఆదివారం,రెండో శనివారం తదితర పండగల సెలవు దినాల్లో కూడా ఆధార్ కేంద్రం పనిచేస్తుందని కావున ప్రజలు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు ,ప్రైవేట్ వర్కింగ్ వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో యుఐడిఎఐ అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్,ఇ గవర్నెన్స్ జిల్లా మేనేజర్ కార్తీక్ కుమార్ ,ప్రోటీన్ టెక్నాలజీస్ సంస్థ నిజామాబాద్ ఆధార్ సేవా కేంద్రం మేనేజర్ సురేష్ కుమార్, ఏ ఎస్ కే కామారెడ్డి జిల్లా మేనేజర్ అనిల్ కుమార్, ఆధార్ కేంద్రం ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ఐక్యతే నియంతృత్వ పాలకులకు నిజమైన ప్రత్యామ్నాయం

ఓంకార్‌కు అర్పించే నిజమైన నివాళి అదే -యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్,అక్టోబర్ 17

ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షిస్తూ, నియంతృత్వ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, కమ్యూనిస్టు, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఇదే తెలంగాణ రైతాంగ ఉద్యమనేత మద్దికాయల ఓంకార్‌కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.మచ్చాపూర్‌లోని ఓంకార్ స్మారక స్థూపం వద్ద పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓంకార్ 18వ వర్ధంతి సభకు కనకం సంధ్య అధ్యక్షత వహించారు. తొలుత పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మోర్తాల చందర్‌రావు పార్టీ జెండాను ఆవిష్కరించగా, గాదగోని రవి ఓంకార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తూ, ప్రశ్నించే విద్యార్థులు, యువత,పౌర సమాజంపై నిర్బంధాలు విధిస్తోందని విమర్శించారు.ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తూ, ఓంకార్ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మోర్తాల చందర్‌రావు, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, సింగతి సాంబయ్య,జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా,డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



దసరా పండుగకు ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ - దసరా రద్దీకి అనుగుణంగా 7 వేల ప్రత్యేక బస్సుల నిర్వహణ



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

బతుకమ్మ, దసరా నేపథ్యంలో మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలితిరుగు ప్రయాణంలోనూ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలిబతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పండుగల నేపథ్యంలో ఆర్టీసీ చేపట్టిన ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై మంత్రి ఎప్పటికప్పుడు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, రీజినల్ మేనేజర్లు (ఆర్ఎంలు), ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఈ మూడు రోజులు బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. ఏయే మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందో ఎప్పటికప్పుడు గుర్తించి, ఆయా రూట్లలో అదనపు బస్సులను నడిపేలా ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు.దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక బస్సుల నిర్వహణ చేపట్టామని, ఇప్పటివరకు బస్సుల నిర్వహణ విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్‌స్టేషన్లలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులకు బస్సుల లభ్యత, రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.బస్‌స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించాలని, రద్దీ నియంత్రణలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.దసరా పండుగ ముగిసిన అనంతరం ప్రయాణికులు ఒకేసారి తిరుగు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున, ఆ రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితులు రాకుండా అవసరమైన రూట్లలో అదనపు బస్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్టీసీ ఎండీ నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని మంత్రి స్పష్టం చేశారు.పండుగల సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకునేందుకు సొంత ఊళ్లకు వెళ్తున్న నేపథ్యంలో, వారి ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆర్టీసీ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

రైతులను ఆదుకోండి ప్రభూ

పంట చివరి దశలో సాగునీరు, నిరంతర విద్యుత్ అందించండి

దండం పెట్టి వేడుకుంటున్నా రైతుల పక్షాన కొండల్‌రెడ్డి విజ్ఞప్తి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17

హుజూరాబాద్ నిజకవర్గం లోని ఆరుగాలం శ్రమించి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతన్నలు ఇప్పుడు పంట చేతికొచ్చే కీలక దశలో నీరు, విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగిల్ విండో అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను గుర్తించి, హుజూరాబాద్ నియోజకవర్గంలోని పంటలకు తక్షణమే సాగునీరు అందించడంతోపాటు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. “దండం పెట్టి వేడుకుంటున్నా.. రైతులను ఆదుకోండి ప్రభూ!” అంటూ ఆయన చేసిన విజ్ఞప్తి రైతుల ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది.పంట చేతికొచ్చే వేళ.. నీటి కష్టాలు!రైతులు నెలల తరబడి కష్టపడి పంటలను కాపాడుకుంటూ వస్తున్నారని, ఇప్పుడు పంటలు చివరి దశకు చేరుకున్న సమయంలో సాగునీరు అందకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం రైతులు అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. పంట చేతికొచ్చే సమయానికి నీటి కొరత ఏర్పడితే ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడులన్నీ వృథా అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తంచేశారు.వ్యవసాయంలో ప్రతి దశ కీలకమే అయినప్పటికీ, పంట చివరి దశలో నీరు అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు నీటి సమస్య మరింత భారంగా మారుతోందన్నారు. రైతులు పండించిన పంటలు సురక్షితంగా చేతికందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఎల్ఎండీలో నీరున్నా.. రైతులకు అందేదెప్పుడుకరీంనగర్ దిగువ మానేరు జలాశయం (ఎల్ఎండీ)లో 15టీఎంసీల నీరు ఉందని పేర్కొంటూ, రైతులకు సాగునీరుఅందించకపోవడంపై కొండల్‌రెడ్డి ప్రశ్నించారు. జలాశయంలో నీటి లభ్యత ఉన్నట్లు చెబుతున్న పరిస్థితుల్లో పంటలకు నీరు అందించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. నీటి నిర్వహణపై సమీక్షించి, సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. పంటలకు అవసరమైన సమయంలో నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, ఈ పరిస్థితిని నివారించేందుకు సాగునీటి సరఫరాపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల అవసరాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని అధికారులనుకోరారు.విద్యుత్ కోతలతో అన్నదాతలకు అవస్థలుసాగునీటితోపాటు వ్యవసాయ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు లేకుండా చూడాలని కొండల్‌రెడ్డి కోరారు.నీరుఅందుబాటులో ఉన్నా మోటార్ల ద్వారా పొలాలకు సరఫరా చేసుకునేందుకు విద్యుత్ సక్రమంగా లేకపోతే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. పంట చివరి దశలో నీటి తడులు అత్యంత అవసరమని, ఈ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే పంటలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆవేదనవ్యక్తంచేశారు.రైతులు పగలూ రాత్రీ శ్రమిస్తూ పంటలనుకాపాడుకుంటున్నారని, వారి శ్రమకు తగిన ఫలితం దక్కాలంటే సాగునీరు, విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండాలనిఅన్నారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌నునిరంతరాయంగా అందించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలనికోరారు.సరఫరాలో సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.రైతు నష్టపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూ దెబ్బే!వ్యవసాయం అనేక గ్రామీణ కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, పంటలు సరిగా పండితేనే రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోగలవని కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. పంట దిగుబడులు తగ్గితే రైతుల ఆదాయం పడిపోవడమే కాకుండా, అప్పుల భారం పెరిగి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల సమస్యలను కేవలం వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంగా కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన సమస్యగా చూడాలని కోరారు.“రైతు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుంది.వ్యవసాయం బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. పంట చివరి దశలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుల కష్టాన్ని గుర్తించి, వారికి అవసరమైన నీరు, విద్యుత్ అందించాలి. రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోకుండా చూడాలి” అని కొండల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం రైతుల ఆవేదనను అర్థం చేసుకుని తక్షణమే స్పందించాలని, సాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. పంటలు చేతికొచ్చే వరకు రైతులకు అండగా నిలవాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఏక్లాస్‌పూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17



సైదాపూర్ మండల కేంద్రంలోని ఏక్లాస్‌పూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వెన్నంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఏక్లాస్‌పూర్ గ్రామంలో ఆర్థిక సమ్మిళితత్వం, ప్రధానమంత్రి బీమా పథకాల ప్రాముఖ్యత, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, బ్యాంకింగ్ సేవలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నుక్కడ్ నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్, నాబార్డ్ ణణవీ శ్రీ జయప్రకాశ్ , ాణవీ శ్రీ నందన్, హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి శాఖ మేనేజర్ అంజన్న కాంపల్లి , ం+దీ ఖీ×జ మేనేజర్,అడ్డగట్ల దేవరాజు , జఖీూ (ఎ×ణూ) కౌన్సిలర్,డి. కిషోర్ , గ్రామ సర్పంచ్,మేకల భాగ్యలక్ష్మి క్రాంతి కుమార్ , ఉపసర్పంచ్ తాడవేని కార్తీక్ , పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మరియు వార్డ్ సభ్యులు తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు

నిర్వహించిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 17 న్యూస్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ ప్రాంతాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ మండపాల్లో కొలువుదీరిన దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని దుర్గామాతను ప్రార్థించారు.రన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు భక్తి, ఐక్యత, సోదరభావాన్ని చాటిచెబుతాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి కుమార్, టేకుల శశిధర్ రెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తూళ్ల నరహరి గౌడ్, అమృత నాయుడు తదితరులు పాల్గొన్నారు.దుర్గామాత మండపాల సందర్శన సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులు ఆమెకు స్వాగతం పలికారు. భక్తి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన

బతుకమ్మ, దాండియా వేడుకలు

వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్

నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడంతో పాటు దాండియా నృత్యాలతో వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. అక్టోబర్ 16న హనుమకొండలోని న్యూ శాయంపేట, హంటర్ రోడ్డులో ఉన్న డార్వి రిసార్ట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, కుల బాంధవులు, సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డా. నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు. బతుకమ్మ పాటలతో ప్రాంగణం మార్మోగగా, దాండియా నృత్యాలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా వెలుమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతిని భావితరాలకు అందించే గొప్ప వేదికలని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలోనూ సంప్రదాయాలను మరచిపోకుండా, వాటి ప్రాధాన్యతను యువతకు తెలియజేయడం అవసరమని అన్నారు. బతుకమ్మ, దాండియా వంటి సాంస్కృతిక వేడుకలు మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు సమాజంలో స్నేహభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో పాల్గొన్న వారంతా ఆనందంగా గడిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన సంఘ నాయకులు, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, మహిళలు, యువతకు నిర్వాహకులకు వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ ఐక్యతను కాపాడుకుంటూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వెలుమ సంక్షేమ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు, కుల బాంధవులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోలీస్ ప్రతిభ చూపే షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు

సూర్యాపేట, అక్టోబర్ 17. మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్ర పౌరులు పోలీసు సేవలు, ప్రజా భద్రత, నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసు అమరవీరుల త్యాగాలు వంటి అంశాలపై గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి పోటీల్లో పాల్గొనవచ్చు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌లను సమర్పించవచ్చు. అలాగే పోలీస్ ప్రతిభ చూపే రీసెంట్ ఫొటోస్ సమర్పించవచ్చు. చివరి తేదీ: 30-10-2026యూనిట్ స్థాయిలో ఉత్తమ మూడు షార్ట్ ఫిల్మ్‌లను, మూడు ఫొటోలను ఎంపిక చేసి, రాష్ట్రస్థాయి ఎంపిక కోసం పంపిస్తారు. ఎంపికైన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారు. షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీల రిజిస్ట్రేషన్ లింక్:https://forms .gle/gVpPmmWFrWZNNRBF6సూర్యాపేట జిల్లా పోలీస్ వివరాలకు పోలీస్ూా 7013923377 ను సంప్రదించవచ్చు

బతుకమ్మ పండుగకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను, చెరువు సుందరీకరణ పనులను, చెరువు కట్టపై నూతనంగా నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ పనులను ఆయన పరిశీలించారు.బతుకమ్మ ఘాట్ మెట్ల వద్ద మాత్రమే కాకుండా, చెరువు వైపు ఇతర ప్రాంతాల్లో కూడా అవసరమైన చోట్ల బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆరేపల్లి చెరువు వద్ద కూడా బతుకమ్మ వేడుకల కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, ఆర్డీవో రామ్మూర్తి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘బేటీ బచావో బేటీ పడావో’ కార్యక్రమం

నిజామాబాదు అక్టోబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి):



మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం (ణఎజుఔ) ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ బస్టాండులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో లోగోతో పాటు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన హ్యాండిల్స్‌ను బస్సుల్లో ఫిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటరమణ , జిల్లా సంక్షేమ అధికారి సౌందర్య , అర్బన్ సీడీపీఓ విజయలక్ష్మి , డిపో ఏఈ వసుంధర , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (ణఎజుఔ) సిబ్బంది పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో ఘనంగా దుర్గాదేవి పూజా కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్న

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 17 న్యూస్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో దుర్గాదేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి గారు హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ, దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమం భక్తి వాతావరణంలో సాగగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి సభ ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్ పువ్వాళ్ల

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)




ఖమ్మం : జిల్లా ఎన్మూర్ మండలం, నాచారం గ్రామంలో ఆదివారం జరగనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సభ ఏర్పాట్లను ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సభను విజయవంతం చేసేందుకు సంబంధిత నాయకులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, మండల నాయకులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎక్లాస్పూర్ బతుకమ్మ సంబరాల సందర్భంగా పనులు పర్యవేక్షణ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17



సైదాపూర్ మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాల సందర్భంగా పనులు పర్యవేక్షణ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల భాగ్యలక్ష్మి క్రాంతి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల ప్రేమ్ కుమార్, ఉప సర్పంచ్ తాడవేనీ కార్తీక్, వెన్నంపల్లి ూాజూా డైరెక్టర్ వీణ దస్తగిరి, సీనియర్ నాయకులు చల్లూరి రవీందర్, ఇల్లందుల సంపత్, తంగేళ్ల అశోక్, ూా కారోబార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగినది.

తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి -ఎల్ నినో ప్రభావం దృష్ట్యా వరి సాగు వద్దని రైతులకు హితవు

దళారులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దు నీటి వనరులు వృధా కాకుండా గట్టి నిఘా కొనసాగించాలి బి - కలెక్టర్ ఇలా త్రిపాతి



నిజామాబాదు అక్టోబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి):

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ నిరంతర పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంట సాగు చేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ ఇలా త్రిపాతితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, పంటల సాగు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత ఖరీఫ్ పంటలను ఏదోవిధంగా కాపాడుకోగలిగినా, రబీలో పంటలకు సాగునీరు అందించడం కష్టతరంగా మారుతుందని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున తగినంత విద్యుత్ ఉత్పత్తి జరుగక, పంటలకు కరెంటు సరఫరాకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే పది నెలల వరకు నిజామాబాద్ నగరం సహా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులను, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జాగ్రత్తలు సూచించారు. ఖరీఫ్ లో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటకు ప్రస్తుతం మార్కెట్ మంచి గిట్టుబాటు ధర పలుకుతోందని, దిగుబడులు కూడా ఆశించిన మేరకు చేతికి అందుతున్నాయని అన్నారు. అయితే రైతులు తమ పంటను నగదు పద్ధతిన విక్రయించాలని అన్నారు. గతంలో రైతుల నుంచి పంట సేకరించి నగదు చెల్లించకుండా పలువురు వ్యాపారులు మోసగించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నగదు చెల్లింపులు వెంటదివెంట జరిపే వారికే ధాన్యం విక్రయించాలని హితవు పలికారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట మరమ్మతులు, తాగునీటి సరఫరా పనులు వేగంగా చేపట్టేలా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన చోట తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప కొత్త బోర్లను తవ్వించకూడదని అన్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రత్యేక పూజలు



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17 :

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన మహాశక్తి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లికి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి మహాశక్తి అమ్మవారినిదర్శించుకునిప్రత్యేకపూజలుచేశారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తమిశెట్టి రాజేష్, రామినేని రమణయ్య, కనకం అశోక్, రాపాక రాజేశ్వర్, కుంభం చిరంజీవి, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మందల సంపత్ రెడ్డి, ముక్కెర సతీష్ కుమార్, ఏ. రామాంజనేయులు, దూలం వీరస్వామి, విశ్వనాథుల వీరకుమార్, గుడాల మహేందర్ ,కంకణాల అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

గీతం ఘనంగా దండియా ఉత్సవం

శుభారంభ్ పేరిట గర్బా, దండియా నృత్యాలు, సంగీతం, సాంస్కృతిక సందడి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 17 :

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, నవరాత్రి స్ఫూర్తిని పురస్కరించుకుని, ‘శుభారంభ్ 2026’ పేరిట ఉత్సాహభరితమైన దండియా ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు. కళాకృతి విద్యార్థి క్లబ్ ఆధ్వర్యంలో, స్త్రీ శక్తి పర్యావరణ సామరస్యం, ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సంగీతం, నృత్యం, సాంస్కృతిక ఉత్సాహంతో నిండిన గర్బా, దండియా నృత్యాలతో ఈ వేడుకలు ఉత్సాహభరితమైన సాయంత్రంగా కొనసాగాయి. ఈ కార్యక్రమం, గీతం ప్రాంగణ సంస్కృతిని, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, విభిన్న విద్యా విభాగాలకు చెందిన విద్యార్థుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించింది. శుభారంభ్, విద్యార్థులకు ఉమ్మడి సాంస్కృతిక అనుభవాల ద్వారా ఒకరితో మరొకరు మమేకమవడానికి, మధురమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి, కలిసికట్టుగా ఉండే ఆనందాన్ని పంచుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది.

శ్రీ మహాలక్ష్మి దేవీ అవతారంలో అమ్మవారి దివ్య దర్శనం

-నోట్ల దండలతో మెరిసిన శరావళి మాత - -పూజలో పాల్గొన్న జర్నలిస్టు ముమ్మడి దొడ్డచారి నిహారిక దంపతులు

మర్కుక్ అక్టోబర్ 17 మీడియా టూ డే


సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరావళి మాత శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.శనివారం ఏడవ రోజు ఉత్సవాల్లో భాగంగా జర్నలిస్టు ముమ్మడి దొడ్డచారి నిహారిక దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని వేద పండితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య సంకల్పంతో అమ్మవారికి కుంకుమార్చన,లక్ష్మీ అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ రోజు అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. ధాన్యలక్ష్మిగా భక్తులకు సిరి సంపదలు అందించే తల్లిగా రూ.100,రూ.50,రూ.20 కరెన్సీ నోట్లతో తయారు చేసిన పొడవైన దండలతో,బంగారు రంగు పట్టు చీరలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.11 ఏళ్లుగా మట్టి విగ్రహమే–పర్యావరణానికి ఆదర్శం:పాములపర్తి శరావళి మాత ఉత్సవ సమితి వరుసగా 11వ సంవత్సరం కూడా పర్యావరణ పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తోంది.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కు దూరంగా ఉండి,కేవలం చెరువు మట్టితో,సహజ రంగులతో తయారు చేసిన దుర్గామాత విగ్రహాన్ని మాత్రమే ప్రతిష్టిస్తున్నారు.ఈ మంచి ఆలోచనకు గ్రామస్తులు,భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ శరావళి మాత ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నారు.టోకెన్ చీరతో అదృష్ట పరీక్షఉత్సవాల్లో భాగంగా అమ్మవారి టోకెన్ చీర రూ.101 టోకెన్ తీసుకున్న భక్తులకు లక్కీ డ్రా ద్వారా అమ్మవారి చీరను ప్రసాదంగా అందజేస్తారు టోకెన్ తో అదృష్టాన్ని,అమ్మవారి కృపాకటాక్షాన్ని పొందాలని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 17 :

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, నవరాత్రి స్ఫూర్తిని పురస్కరించుకుని, ‘శుభారంభ్ 2026’ పేరిట ఉత్సాహభరితమైన దండియా ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు. కళాకృతి విద్యార్థి క్లబ్ ఆధ్వర్యంలో, స్త్రీ శక్తి పర్యావరణ సామరస్యం, ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సంగీతం, నృత్యం, సాంస్కృతిక ఉత్సాహంతో నిండిన గర్బా, దండియా నృత్యాలతో ఈ వేడుకలు ఉత్సాహభరితమైన సాయంత్రంగా కొనసాగాయి. ఈ కార్యక్రమం, గీతం ప్రాంగణ సంస్కృతిని, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, విభిన్న విద్యా విభాగాలకు చెందిన విద్యార్థుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించింది. శుభారంభ్, విద్యార్థులకు ఉమ్మడి సాంస్కృతిక అనుభవాల ద్వారా ఒకరితో మరొకరు మమేకమవడానికి, మధురమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి, కలిసికట్టుగా ఉండే ఆనందాన్ని పంచుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది.

దుబ్బ కోటర్స్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



త్రిపురారం అక్టోబర్ 17 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ కోటర్స్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరుతూ సర్పంచ్, వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి - ఎల్ నినో ప్రభావం దృష్ట్యా వరి సాగు వద్దని రైతులకు హితవు

దళారులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దు - నీటి వనరులు వృధా కాకుండా గట్టి నిఘా కొనసాగించాలి -కలెక్టర్ ఇలా త్రిపాతి




నిజామాబాదు అక్టోబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి):

ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ నిరంతర పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంట సాగు చేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ ఇలా త్రిపాతితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, పంటల సాగు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత ఖరీఫ్ పంటలను ఏదోవిధంగా కాపాడుకోగలిగినా, రబీలో పంటలకు సాగునీరు అందించడం కష్టతరంగా మారుతుందని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున తగినంత విద్యుత్ ఉత్పత్తి జరుగక, పంటలకు కరెంటు సరఫరాకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే పది నెలల వరకు నిజామాబాద్ నగరం సహా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులను, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జాగ్రత్తలు సూచించారు. ఖరీఫ్ లో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటకు ప్రస్తుతం మార్కెట్ మంచి గిట్టుబాటు ధర పలుకుతోందని, దిగుబడులు కూడా ఆశించిన మేరకు చేతికి అందుతున్నాయని అన్నారు. అయితే రైతులు తమ పంటను నగదు పద్ధతిన విక్రయించాలని అన్నారు. గతంలో రైతుల నుంచి పంట సేకరించి నగదు చెల్లించకుండా పలువురు వ్యాపారులు మోసగించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నగదు చెల్లింపులు వెంటదివెంట జరిపే వారికే ధాన్యం విక్రయించాలని హితవు పలికారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట మరమ్మతులు, తాగునీటి సరఫరా పనులు వేగంగా చేపట్టేలా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన చోట తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప కొత్త బోర్లను తవ్వించకూడదని అన్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు

రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలపై పలు కీలక సూచనలు చేసిన టీపీసీసీ..



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 17 :

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం నార్సింగిలోని ఆయన నివాసంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నికలలో ఓటర్ నమోదు ప్రక్రియ తదితర అంశాలపై కీలక సూచనలు చేసి కష్టపడి పనిచేయాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా నీలం మధు టీపీసీసీకి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

స్కూల్ సర్కిల్ దుర్గామాతను దర్శించుకున్న ఉపసర్పంచ్ శ్రీకాంత్ గౌడ్



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17 : గాలిపల్లి గ్రామంలో “స్కూల్ సర్కిల్ “ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్ అమ్మవారిని దర్శించుకోని అమ్మవారి సేవ కార్యక్రమంలో పాల్గొని శనివారం రోజు ఏర్పాటు చేసిన అన్నదానం కోసం 3 రైస్ బ్యాగ్ లు , 2,000 రూపాయలు అన్నదానం కోసం. కమిటీ సభ్యులకు అంద చేసారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ రాగుల శ్రీకాంత్ కు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బోలుమాల వరలక్ష్మి – అర్జున్, కొట్టపెల్లి పద్మ – బాబు, సుధగోని శ్రీకాంత్, కర్రవుల శ్రీకాంత్ తో పాటు గ్రామస్తులు, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీతం జాతీయ ఏఐ ఛాలెంజ్ 2026

రూ. 20 లక్షల వరకు నగదు పురస్కారాలు - తొలి బహుమతిగా రూ.9 లక్షలు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 17 :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంటర్మీడియెట్ లేదా ం2, డిగ్రీ విద్యార్థుల కోసం ఒక జాతీయ స్థాయి కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆవిష్కరణల ఛాలెంజ్ ను ప్రకటించింది. నిజ జీవిత సమస్యలకు వినూత్నమైన, ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు, భారతదేశ వ్యాప్తంగా ఉన్న 11, 12 తరగతులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను గీతం జాతీయ ఏఐ ఛాలెంజ్ పోటీ ఆహ్వానిస్తోంది. ‘కృత్రిమ మేధస్సుతో నిర్మించండి, జాతీయ స్థాయిలో పోటీపడండి’ అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ పోటీలో మొత్తం 20 లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేస్తోంది. లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎం), ఏఐ ఏపీఐలు, కస్టమ్ మోడల్స్, ఆటోమేషన్ టూల్స్, ఓపెన్-సోర్స్ ప్లాట్ ఫారాలు, ఏఐ ఏజెంట్లతో సహా కృత్రిమ మేధస్సు సాంకేతికతలను ఉపయోగించి, అర్థవంతమైన సవాళ్లను గుర్తించి, ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేసేలా యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించడమే ఈ పోటీ లక్ష్యం. పోటీలో పాల్గొనేవారు వ్యక్తిగతంగా, లేదా గరిష్టంగా నలుగురు సభ్యుల బృందాలుగా నమోదు చేసుకోవచ్చు. ఈ పోటీ అన్ స్టాప్ ద్వారా ఆన్ లైన్ సమర్పణతో ప్రారంభమవుతుంది. ఇందులో పాల్గొనేవారు తమ ఆలోచనను, నమూనాని (ప్రోటోటైప్) ఐదు స్లైడ్ల పిచ్ డెక్ లో ప్రదర్శించాలి. ఈ పిచ్ డెక్ లో సమస్య వివరణ, దాని ప్రాముఖ్యత, ఏఐ అనుసంధానం, పనిచేసే డెమో లేదా భావన యొక్క నిరూపణ (ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్) వంటి అంశాలు ఉండాలి. ఈ పోటీ అనేక దశల ద్వారా కొనసాగుతుంది. ఇందులో భాగంగా టాప్ 200 జట్లతో ఆన్ లైన్ క్వార్టర్-ఫైనల్స్, గీతం ప్రాంగణంలో టాప్ 100 జట్లతో ఆఫ్ లైన్ సెమీ-ఫైనల్స్, టాప్ 20 జట్లతో గ్రాండ్ ఫైనల్ ఉంటాయి. పాల్గొనేవారికి నిపుణులైన జ్యూరీ ప్యానెళ్ల ముందు తమ ఆవిష్కరణలను ప్రదర్శించే, అలాగే స్ట్రాటజీ వర్క్ షాపులు, పోటీ పిచింగ్ సెషన్లలో పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. విజేత జట్టుకు 9 లక్షల రూపాయలు, రెండవ బహుమతికి 6 లక్షల రూపాయలు, మూడవ బహుమతికి 3 లక్షల రూపాయల నగదు పురస్కారాలు లభిస్తాయి. రెండు రన్నరప్ జట్లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున లభిస్తాయి. పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు. గీతం జాతీయ ఏఐ ఛాలెంజ్ 2026, యువతలో సృజనాత్మకత, సాంకేతిక ఆవిష్కరణ, వ్యవస్థాపక ఆలోచనా విధానాన్ని పెంపొందించి, వాస్తవ ప్రపంచంలోని తీవ్రమైన సవాళ్లను పరిష్కరించడానికి, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించడానికి ఏఐని ఉపయోగించుకునేలా వారికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

GITAM
DEEMED TO BE UNIVERSITY

త్రిపురారంలో ఘనంగా దుర్గాదేవి బ్రహ్మ కలశం ఊరేగింపు



త్రిపురారం అక్టోబర్ 17 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం: మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో కొలువుదీరిన శ్రీ దుర్గామాత నవరాత్రి మహోత్సవాల ఐదో వార్షికోత్సవం సందర్భంగా దుర్గాదేవి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం బ్రహ్మ కలశం ఊరేగింపును త్రిపురారం పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీ స్వాములు, భవానీ మాతలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శాసన మండలి పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి,

మండలంలోని అన్ని గ్రామాల్లో హెల్ప్ లైన్ కేంద్రాలను ప్రారంభించాలి

సూర్యాపేట, అక్టోబర్ 17. మీడియా టుడే :

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొనినల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూర్యాపేట మండలంలోనియండ్లపల్లి, ఎల్కారం గ్రామాలలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాలను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని వార్డుల్లో తక్షణమే నమోదు కేంద్రాలని ప్రారంభించా లన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు దాన్ని బాధ్యతగా వినియోగించు కోవాలని సూచించారు. ముఖ్యంగా యువ పట్టభద్రులు తమ ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. 00

ఇస్నాపూర్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న గడీల శ్రీకాంత్ గౌడ్




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 17 :

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని పటాన్ చెరు మండల బీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి ,గణేష్ గడ్డ ఆలయ చైర్మన్ లచ్చి రెడ్డి ,శ్రీనివాస్ ,సంతు ,మున్సిపల్ కౌన్సిలర్స్ పెలిమెల వెంకట్ ,సందీప్ ,శ్రీనివాస్,నాయికోటి రాకేష్,నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సోమారం గ్రామ శివారు లో అక్రమ పేలుడు పదార్థాలు స్వాధీనం .. ఒకరి అరెస్ట్. ?





కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17 :

విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులో వ్యవసాయ బావి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ పేలుడు పదార్థాలు కలిగి ఉన్నట్లు గుర్తించి రామడుగు మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన వేముల భూమయ్య ను అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి 475 జిలెటిన్ స్టిక్స్, సుమారు 3,000 మీటర్ల డిటోనేటింగ్ వైర్ 3 బండిళ్లు,రెండు కంప్రెసర్ ట్రాక్టర్లు నంబర్లు: ూ 02 ఖజ 2690, ం+ 02 ం 0082 స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, కంప్రెసర్ ట్రాక్టర్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సైదాపూర్ పోలీసులకు అప్పగించారు.

CRYA 2026 క్రికెట్ టోర్నమెంట్‌లో వరంగల్ కింగ్స్ ఘన విజయం

రాయలీనా కింగ్స్‌పై 15 పరుగుల తేడాతో గెలుపు..

శ్రీకాంత్ రెడ్డికి బెస్ట్ బ్యాట్స్‌మన్,

యెరువ మహేష్ రెడ్డికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,అక్టోబర్ 17

జ్ూ 2026 క్రికెట్ టోర్నమెంట్‌లో అల్లం బాల కిషోర్ రెడ్డికి చెందిన వరంగల్ కింగ్స్ జట్టు ఘన విజయం సాధించింది. రాయలీనా కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 పరుగుల తేడాతో గెలుపొందింది. అద్భుత బ్యాటింగ్‌తో శ్రీకాంత్ రెడ్డి బెస్ట్ బ్యాట్స్‌మన్ అవార్డు అందుకోగా, బ్యాటింగ్‌లో 57 పరుగులు, బౌలింగ్‌లో 4 వికెట్లతో రాణించిన యెరువ మహేష్ రెడ్డి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.ఈ అవార్డులను అల్లం బాల కిషోర్ రెడ్డి ప్రదానం చేసి ఆటగాళ్లను అభినందించారు.తొలుత బ్యాటింగ్ చేసిన వరంగల్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 178 పరుగులు సాధించింది. యెరువ మహేష్ రెడ్డి 41 బంతుల్లో 57 పరుగులు, శ్రీకాంత్ రెడ్డి 29 బంతుల్లో 47 పరుగులు, అంబటి లౌర్డు రెడ్డి 9 బంతుల్లో 18 పరుగులు చేశారు.అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన రాయలీనా కింగ్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది.ఆ జట్టు తరఫున యూరం అరుణ్ రెడ్డి 56 పరుగులు, మారెడ్డి తుమ్మ 37 పరుగులు చేశారు. వరంగల్ కింగ్స్ బౌలర్లలో యెరువ మహేష్ రెడ్డి 4 వికెట్లు,నిఖిల్ రెడ్డి 2 వికెట్లు, అంబటి లౌర్డు రెడ్డి ఒక వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. వరంగల్ కింగ్స్ సమష్టి కృషితో విజయం సాధించడంపై టీం ూదీ= సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అల్లం బాల కిషోర్ రెడ్డి, అవార్డులు అందుకున్న ఆటగాళ్లు, జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు. రానున్న మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కామోల్‌లో పోచమ్మ ఆలయంలో ఘనంగా కుంకుమార్చన పూజలు

- నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు.

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, గ్రామస్థులు.

భైంసా అక్టోబర్ 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు.నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా అమ్మవారిని వివిధ పూజా ద్రవ్యాలతో పూజించి, కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు భక్తితో కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొనగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు.

తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత.. యాసంగిలో వరి సాగు చేయవద్దు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ బెనహుర్ మహేష్ దత్ ఎక్కా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 17 :

సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్, సాగునీటి అవసరాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రానున్న పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు చిత్ర మిశ్రా, బి. సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, గరీమ అగర్వాల్ లతో కలిసి ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఉన్నత అధికారులు వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, నీటి సంరక్షణ, ఉపాధి హామీ, మున్సిపాలిటీల్లో అమృత్ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కామాట్లాడుతూ. సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో వచ్చే ఏడాది ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, కొత్తగా నీటి ప్రవాహాలు లేని పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల బోరు బావులు ఉండగా, వాటిలో 5 నుంచి 6 లక్షల వరకు పనిచేయని పరిస్థితి ఉందని, భూగర్భ జలాలు వేగంగా తగ్గుతున్నాయని తెలిపారు.యాసంగి సీజన్‌లో వరి సాగుకు నీటి లభ్యత ఉండే అవకాశం లేనందున రైతులను వరి సాగు నుంచి దూరంగా ఉంచేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా ఉండాలని, తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ఆదేశించారు.ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటలను ప్రోత్సహించాలని, కోతులు, ఇతర సమస్యలు లేని ప్రాంతాల్లో కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, పంటల అవసరాలను వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా సాగు చేసి నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.ఈ సమీక్షలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రపుల్ దేశాయి, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వ్యవసాయ, సాగునీటి, విద్యుత్, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక, మున్సిపల్ శాఖల అధికారులు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

ప్రజల ఆరోగ్యమే నిజమైన సంపద: బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 17,మీడియా టుడే ప్రతినిధి

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" నినాదంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనలను బండి రమేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలో పాల్గొని, ఆలయ షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్




మిర్యాలగూడ, అక్టోబర్ 17 (మీడియా టుడే)

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో నిర్వహించిన దుర్గామాత పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నిధులతో నిర్మించిన దుర్గామాత ఆలయ షెడ్డును ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి గ్రామస్థులు, భక్తులు సంప్రదాయ నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. భక్తుల కోలాహలం, అమ్మవారి నామస్మరణల మధ్య గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం షెడ్డును ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి సహకరించిన నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేక సైదులు, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జానారెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంటల విధ్వంసాన్ని వెంటనే ఆపాలి

నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూములను స్వాధీనం చేసుకోవాలి

రైతు సంఘాల నాయకులు రాచర్ల బాలరాజు,సోమిడి శ్రీనివాస్ డిమాండ్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,గీసుగొండ,అక్టోబర్ 17

నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు నిర్మించ తలపెట్టిన నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం కోసం రైతుల పంటలను ధ్వంసం చేయడాన్ని వెంటనే ఆపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు,తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గీసుగొండ మండలం గంగాదేవిపల్లి శివారులో జాతీయ రహదారి నిర్మాణం వల్ల పంటలు నష్టపోతున్న రైతుల భూములను రైతు సంఘాల నాయకులు సందర్శించారు. రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జాతీయ రహదారి, రెవెన్యూ అధికారులు పంటలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని, గ్రామాల వారీగా పరిహారంలో వ్యత్యాసాలు ఉండటం తగదని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులు తగ్గాయని, ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలు చేతికొచ్చే దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమయంలో పంటలను ధ్వంసం చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరానికి రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు పంట నష్టపరిహారం ఇస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ, పంట దిగుబడి ద్వారా ఎకరానికి సుమారు రూ.1.30 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని నాయకులు తెలిపారు. రైతులకు తగిన పరిహారం చెల్లించాలని కోరారు.జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని, ఖరీఫ్ పంటలు పూర్తయ్యే వరకు రైతుల భూములను స్వాధీనం చేసుకోవద్దని జాతీయ రహదారి, రెవెన్యూ అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు సోమిడి సాంబయ్య, సిర్ల రవీందర్‌తో పాటు బాధిత రైతులు పెండ్లి చిన్న మల్లారెడ్డి, పెండ్లి సరోజన,రమేష్, ఎరుకల రమేష్, ప్రవీణ్, విమల తదితరులు పాల్గొన్నారు.

మొద్దు నిద్రలో పౌర సరఫరాల శాఖ చుక్కలంటుతున్న బియ్యం ధరలు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:





తెలంగాణ రాష్ట్రంలో ఎలినోవా ప్రభావంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కార్పొరేట్ సంస్థలు వ్యాపార వర్గాలు. గతంలో రైతుల వద్ద నుండి వడ్ల సేకరణ 2200/- వందలకు జరిగినప్పుడు బియ్యం ధర 3800 వరకు ఉండేది కానీ నేడు కింటా బియ్యం ధర ఎనిమిది వేల రూపాయల వరకు తీసుకువెళ్లినారు.ఇది పదివేలు 12000 కూడా వెళ్లడానికి అవకాశం ఉన్నది అని కొన్ని వ్యాపార వర్గాలు ప్రచారం చేసుకుంటున్నాయి. మరి పౌరసరఫరాల శాఖ ఎలాంటి బాధ్యత నిర్వహిస్తుంది.? పౌరులకు నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలను అంటే విధంగా ప్రయత్నాలు చేస్తూ పేద ప్రజలను దోచుకునే వ్యాపార వర్గాల పైన ఎలాంటి కొరడా ఝుల్పించడానికి సిద్ధమవుతున్నాయి అనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది ప్రజలకు. ఇంతవరకు కొత్త వడ్ల ధర ప్రభుత్వం ప్రకటించలేదు. కానీ వ్యాపార వర్గాలు మాత్రం బియ్యం ధరలను విపరీతంగా పెంచి వేసి పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారు.ఈ ప్రభుత్వాలు నిమ్మకు నిరెత్తినట్లుగా ప్రవర్తిస్తూ దోపిడీ వర్గాలకు సహకరిస్తూ లంచాలను కమిషన్లను పందికొక్కుల మాదిరి బొక్కే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ విషయం పైన పాలక పక్షం దృష్టిసారించాలి. క్యాబినెట్ సమావేశాలు నిర్వహించి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధరల నియంత్రణ చేయవలసిన బాధ్యత అవసరం ఉన్నది. పాలకుల పైన ప్రతి ఒక్క దుకాణంలో నిర్ణీత ధరల బోర్డును ఏర్పాటు చేయాలి. ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో ఉండాలి అంటున్న ఆలేరు నియోజకవర్గ సామాన్య ప్రజలు.

పండుగల స్ఫూర్తితో ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషిచేయాలి

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కవయిత్రి పత్తిపాటి మంజుల

ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను గౌరవిస్తూ జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగలు మనకు ప్రకృతితో ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటిచెబుతాయని అన్నారు. బతుకమ్మలో పూలను పూజించడం, జమ్మిచెట్టును ఆరాధించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఉన్న విశిష్ట స్థానాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే అలవాట్లపై కూడా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. పండుగల స్ఫూర్తితో ప్రకృతిని కాపాడుకుంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆమె సూచించారు.

ఆలేరు వెంకటేశ్వర వైన్స్ దగ్గర వృధాగా పోతున్న మిషన్ భగీరథ మంచినీరు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు రైల్వే అండర్ పాస్ వెంకటేశ్వర వైన్స్ దగ్గర గత మూడు రోజులుగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ మంచినీరు అసలే కరువు మరియు పండగ సీజన్ రాష్ట్రంలో జలాశయాలలో నీటి లభ్యత కూడా చాలా తక్కువగా ఉన్నది. మరమ్మత్తులు చేయకుండా విలువైన నీటిని సంరక్షించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు అంటున్న ఆలేరు బిజెపి నాయకులు బందెల సుభాష్.

డిపీ రాయ్ రాసిన రాజీవ్ గాంధీ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి అందించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్


ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం రోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితులు డిపీ రాయ్ రాసిన రాజీవ్ గాంధీ జీవిత చరిత్ర పుస్తకంను బహుకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొత్నాక్ ప్రమోద్ కుమార్,జిల్లా నాయకులు రాచమల్ల రమేష్, మహమ్మద్ అతహర్.

కూకట్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు

కూకట్ పల్లి, అక్టోబర్ 17 (మీడియా టుడే ప్రతినిధి)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

చీరలు పంపిణీ చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భారత్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకల్లో సుమారు 2,000 మంది మహిళలు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

రాములవారి గుడి నిర్మాణం 30 ఏళ్ల కల సహకారం అయ్యింది: సర్పంచ్ వెంకటేశ్వర్లు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బైరాం నగర్, రాజానగరం గ్రామంలో రాముల వారి గుడి 30 ఏళ్ల తర్వాత గుడి నిర్మాణానికి నోచుకోని శనివారం రోజు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజుల చేతుల మీదుగా స్లాబ్ పోయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాములవారి గుడి నిర్మాణం 30 ఏళ్ల కళాసాకారం అయిందని ఆయన అన్నారు. ఈ గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడి నేను సర్పంచ్ గా అయ్యి ఈరోజు గుడి నిర్మాణం నా చేతుల మీదుగా స్లాబ్ పోయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండ వీర మల్లయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు వైఎస్ఎన్ గార్డెన్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:



గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్లో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి,ఆలేరు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు,ఆలేరు నియోజకవర్గంలోని మండలాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణుల నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్

కూకట్పల్లి, అక్టోబర్ 17మీడియా టుడే ప్రతినిధి



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పలు ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖైతలాపూర్లోని దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రకాష్ ముదిరాజ్, చిత్తరామ టెంపుల్లో తూము వేణు, బేగంపేటలో రమేష్ ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. సత్యం శ్రీరంగం

కూకట్పల్లి, అక్టోబర్ 17మీడియా టుడే ప్రతినిధి



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కూకట్పల్లి గ్రామంలోని రామాలయం, కేపీహెచ్బీ 9వ ఫేజ్లో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజిరెడ్డి, పవన్, భార్గవ్తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను బలితీసుకునే బండరావిరాల

డంపింగ్ యార్డ్ జీవో నెం. 20ని తక్షణమే రద్దు చేయాలి

పచ్చని పల్లెల్లో మృత్యుఘోష మిగిల్చే ఈకో టౌన్ ప్రాజెక్టును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

పిల్లాయిపల్లిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు17/మీడియా టుడే:
ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటూ, పచ్చని పల్లెల్లో మృత్యుఘోష మిగిలించేందుకు బండరావిరాల గ్రామంలో ప్రతిపాదించిన అపవిత్ర “ఈకో టౌన్ ప్రాజెక్టు” (చెత్త డంపింగ్ యార్డ్) ప్రతిపాదనను మరియు దానికి సంబంధించిన వివాదాస్పద జీవో నెం. 20ని ప్రభుత్వం తక్షణమే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. శనివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని “ రౌండ్ టేబుల్ సమావేశం “ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహ్మ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం మరియు జీవనాధారాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్నగర్, దమ్మాయిగూడలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ వల్ల అనేక అనుభవాలు మన కళ్లముందే ఉన్నాయని, అక్కడ వేల టన్నుల చెత్త వల్ల వెలువడిన విషపూరిత మురికి నీరు (లీచేట్) భూమిలోకి ఇంకిపోయి కిలోమీటర్ల మేర బోరు బావులు, చెరువులు కలుషితమయ్యాయని భూగర్భ జలాలు విషతుల్యముగా మారాయి అని గుర్తుచేశారు. బండరావిరాలలోనూ ఇదే జరిగితే సహజ వనరులు శాశ్వతంగా నాశనమవుతాయన్నారు. చెత్త కుప్పల నుండి వెలువడే మిథేన్, ఇతర రసాయన వాయువుల వల్ల గాలి దుర్గంధభరితంగా మారి ప్రజలు ఆస్తమా, ఊపిరితిత్తులు, చర్మ వ్యాధుల బారిన పడతారని హెచ్చరించారు. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు ప్రబలుతాయని, కీసర, జవహర్నగర్ తరహాలో విష పొగల వల్ల ప్రజలు అస్వస్థతకు గురవుతారని తెలిపారు. ఈ ప్రాంత ప్రధాన జీవనాధారమైన వ్యవసాయం, పశుపోషణ పూర్తిగా దెబ్బతింటాయని, రసాయన వ్యర్థాల వల్ల భూములు నిస్సారమై పంట దిగుబడులు పడిపోతాయని అన్నారు. కలుషిత నీరు, గడ్డి తిని పశువులు మరణిస్తే రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి కుంగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వార్తలతోనే ఇక్కడి భూముల విలువలు పడిపోతాయని, రైతులు తమ అవసరాలకు అమ్ముకోవాలన్నా, బ్యాంకు రుణాలు పొందాలన్నా ఇబ్బందులు తప్పవని, దీనివల్ల రైతాంగానికి కోలుకోలేని ఆర్థిక నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు తరచూ జబ్బుల బారిన పడి సంపాదనంతా ఆసుపత్రులకే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. దుర్వాసన వల్ల స్థానిక పాఠశాలల్లో పిల్లలు చదువుకోలేని వాతావరణం ఏర్పడి, రాబోయే తరాల విద్యాభ్యాసానికి పెద్ద ఆటంకంగా మారుతుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రజల ప్రాణాలు తీసే చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని నర్సింహ డిమాండ్ చేసినారు. సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి, పిల్లాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి మాట్లమాట్లాడుతూ బండరావిరాల మరియు చుట్టుపక్కల గ్రామాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకై జారీ చేసిన వివాదాస్పద జీవో నెంబర్ 20 ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జనావాసాలు, పచ్చని వ్యవసాయ భూములు, చెరువులకు దూరంగా ఉన్న నిర్జన ప్రదేశాలలో మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో, ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ ప్రాంత సహజ వనరులు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు ప్రకారం ప్రాణాలను, భూములను బలితీసుకునే ఏ ప్రాజెక్టునూ అంగీకరించబోమని వారు స్పష్టం చేశారు. జీవో నెం. 20ని రద్దు చేసే వరకు పార్టీలకతీతంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గ్రామ సర్పంచ్ పెరమల్ల మహాలక్ష్మి దానయ్య , సింగిల్ విండో చైర్మన్ కళ్యం రాఘవరెడ్డి తోపాటు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అందేల హరీష్, పత్తి భిక్షపతి, రంగ విశ్వనాథం, యం. సత్తయ్య , కే. శంకర్, ప్రతాప్ రెడ్డి, లింగాల నరసింహ, ప్రబాకర్, నరసింహా రెడ్డి, టి. బాబు,ఏ.అంజయ్య,కిష్టయ్య, జి. నాగభూషణం, మల్లయ్య యన్. లింగస్వామి,బి భిక్షపతి, యాదయ్య, మల్లారెడ్డి, కే. ఆంజనేయులు, భిక్షపతి, డి. వెంకటేశం , బి. బాలరాజు, కే. బాల్ నర్సింహ, ఏ. యాదయ్య కే.అశోక్, ఏ. నర్సింహ, మాల్యాద్రి రెడ్డి, గంగారెడ్డి ఏ. హరి,తదితరులు పాల్గొన్నారు.

కర్నాటిస్ఫూర్తితోవామపక్షఐక్య ఉద్యమాలనునిర్మించాలి

సిపిఐ(ఎం)కేంద్రకమిటీనాయకుడు తమ్మినేని వీరభద్రం

నేలకొండపల్లి అక్టోబర్17 మీడియా టుడే ప్రతినిధి
ఖమ్మం తొలి మాజీ శాసనసభ్యులు సిపిఐ సీనియర్ నేత కర్నాటి కృష్ణయ్య స్ఫూర్తితో వామపక్ష ఐక్య ఉద్యమాలను నిర్మించాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి వేడుకలకు తమ్మినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక కృష్ణయ్య స్థూపం వద్ద చిత్రపటానికి పూల మాలలు వేసి తమ్మినేని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేసేవారని, వ్యక్తిత్వపరంగా ఆయన మృదు స్వభావం కలిగి ప్రతి ఒక్కరితో సౌమ్యంగా మాట్లాడే వారన్నారు. కమ్యూనిస్టు పార్టీలతో భిన్నాభిప్రాయాలు ఉన్న ఏనాడు కక్షపూరితంగా వ్యవహరించని నిబద్ధత కలిగిన ఉత్తమ కమ్యూనిస్టు నేత అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న దాడుల ప్రభావంతో ప్రజలపై నిత్యవసర ధరల భారం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమెరికా సామరాజవాదుల నుసరిస్తున్న విధానాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కమ్యూనిస్టు పార్టీల వైపు ప్రజలు అనుసరిస్తూ ఉద్యమాలలో పాల్గొంటున్నారన్నారు. దేశంలో కమ్యూనిస్టు ఎజెండా లేకుంటే దేశానికి భవిష్యత్తు లేదని ప్రస్తుత పాలకులు అనివార్యంగా గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు బలహీనపడిన మాట వాస్తవమని, అలా అని కొంతమంది కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టు పార్టీకి భవిష్యత్తు లేదని చెప్పడం సరైనది కాదని, కమ్యూనిస్టు ఎజెండా లేకుంటే దేశానికే భవిష్యత్తు లేదని ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు కోరుకునేది బూర్జువా పార్టీల మాదిరిగా వ్యవస్థను యధాతధంగా ఉంచడం కాదని, వ్యవస్థలో మార్పులు రావాలని, పేదలు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, కూలీలు ప్రతి ఒక్కరి బ్రతుకులు మారాలని ఉద్యోగం, విద్య, వైద్యం ఉద్యోగం, నీళ్లు, నిధులు, ప్రతి ఒక్కరికి దక్కాలని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని కోరుకుంటుందన్నారు. ఎన్నికల వ్యవస్థను డబ్బు, మద్యం, రిగ్గింగ్, ఎమ్మెల్యేల కొనుగోలు, చివరకు పేదల ఓట్లు తొలగింపు ఒంటి అంశాలతో తీవ్ర ప్రభావం చూపించాయన్నారు. ఫలితంగా ప్రజల జీవితాలు మారకపోగా రౌడీలు, గుండాలు, పారిశ్రామికవేత్తలు చట్టసభలలోకి అడుగుపెట్టి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ రావాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడినా వారి అజెండా బలహీనపడలేదన్నారు. గతంలో ఢిల్లీ కేంద్రంగా ఏడాది పాటు జరిగిన రైతు ఉద్యమంలో 750 మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తిప్పి కొట్టి విజయం సాధించారన్నారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీలు, సంఘాలు ప్రగతిశీల, క్రియాశీలక పాత్ర పోషించాయన్నారు. ఢిల్లీలో జెన్జీ ఉద్యమంలో భాగంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థలో మార్పులు, హక్కుల సాధనకై జంతర్ మంతర్ ను రణభూమిగా మార్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయక తప్పలేదన్నారు. ఈ విషయాలపై కమ్యూనిస్టు పార్టీలు మొదటి నుండి చెబుతున్న ఎవరికి అర్థం కాలేదని, సమస్య తీవ్రత పెరగడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీ చెప్పిన విధంగా ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల వ్యవస్థలో మార్పులు, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓట్ల తొలగింపు తదితర సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఊపొందుకున్నాయని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని అక్రమంగా ఓట్ల తొలగింపు ప్రభుత్వాల ఏర్పాటు వంటి విధానాలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారన్నారు. మొదటి నుండి కమ్యూనిస్టు పార్టీలు చెప్పిన విధంగానే కమ్యూనిస్టుల ఎజెండానే నేడు ప్రతి ఒక్కరు అనుసరిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, కూలీలు, కార్మికులు ప్రతి ఒక్కరు నుండి బిజెపి పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న అసమర్థ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్యవంతం చేయాలని తద్వారా వామపక్ష ఐక్య ఉద్యమాల



ద్వారా పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను సమస్యల నుండి దృష్టి మరల్చే విధంగా డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో పబ్బం గడుపుతున్నారన్నారు. కమ్యూనిస్టులు కోరుకున్నట్లు పోరాటాల కాలానికి మార్గం సుగమం కాబోతుందని, మన పెద్దలు కోరుకున్నట్లు ఉద్యమాల కాలానికి ప్రాధాన్యత పెరుగుతుందని ఎర్రకోటపై ఎర్రని జెండా ఎగరేసే రోజులు రాబోతున్నాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.ఆ దిశగా రాబోయే రోజులలో సోదర వామపక్ష పార్టీలతో ఐక్య ఉద్యమాలను నిర్మించి పాలకుల ప్రజా వ్యతిరేక అసమర్థ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నాయకులు మహమ్మద్ మౌలానా, భాగం హేమంతరావు, జమ్ముల జితేందర్రెడ్డి, కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి బచ్చలకూరి పుల్లయ్య, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, కె.వి.రామిరెడ్డి సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, ఇంటూరి అశోక్, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, బొడ్డు మధు, సిరికొండ నాగేశ్వరరావు, కె.వి చారి, మందడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, మల్లె పోయిన ఉపేందర్, పాల్తీయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ నూతన ఎస్ఐగా ఉప్పు నగేశ్ బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ అక్టోబర్ 17
మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)
మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్గా ఉప్పు నగేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎం. లక్ష్మయ్య నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ నగేశ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఇసుక అక్రమ రవాణా, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను అరికడతామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

37 మంది నిరుపేద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
గీసుకొండ,అక్టోబర్ 17
మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గీసుగొండ మండలం కొనాయమాకుల గ్రామంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద సంగెం మండలం, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15, 16, 17వ డివిజన్లకు చెందిన 37 మంది నిరుపేద మైనారిటీ మహిళలకు ఎమ్మెల్యే కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.ఆధునిక కుట్టు మిషన్లు అందించడంతో పాటు శిక్షణ ఇచ్చి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు తదితర పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూరుస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కే. రమేష్, మైనారిటీ సంక్షేమ అధికారి టీ. రమేష్, ఎంపీడీవోలు శ్రీధర్, రవీందర్, తహసీల్దార్ రియాజుద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాడి శివ,ఇండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్‌లో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్, అక్టోబర్ 17:

నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.జుక్కల్ గ్రామ శివారులో ఆధునిక క్రీడా సదుపాయాలతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణం కోసం గతంలో రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రతిపాదనల మేరకు 2026--27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రూ.5 కోట్ల నిధులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. మంజూరైన నిధులతో స్టేడియం నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు వివరించారు. పనులు ప్రారంభమైన అనంతరం మరో రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపినట్లు వెల్లడించారు.

యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు

జుక్కల్ గ్రామ శివారులో స్టేడియం నిర్మాణం పూర్తయితే నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసి, వివిధ స్థాయిల్లో రాణించేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు. క్రీడల అభివృద్ధికి ఈ నిధుల మంజూరు కీలక ముందడుగుగా నిలవనుంది.

అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ



నారాయణఖేడ్: అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అలిగే జీవన్ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 22న అంబేద్కర్ చౌక్ వద్ద నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం అంబేద్కర్ భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ..ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహారదీక్ష ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

మహంకాళి ఆలయానికి దర్పణం అందజేత

-సేవ ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్

మర్కుక్,అక్టోబర్ 17 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహంకాళి దేవాలయానికి శనివారం సేవ ఫౌండేషన్ చైర్మన్ తాండ బాలకృష్ణ గౌడ్ విశ్వకర్మ సంఘం వారికి అద్దాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు ,సామాజిక ఐక్యతకు ప్రతీకలని,వాటి అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.భక్తి,సేవ,సమాజ శ్రేయస్సే లక్ష్యంగా సేవ ఫౌండేషన్ పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తాండ శ్రీనివాస్ గౌడ్,పోచయ్య గౌడ్,తాడూరి స్వామి గౌడ్,సుధాకర్ గౌడ్,ముమ్మడి దొడ్డచారి,కాశ లింగచారి,బోయి రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

జీతాలు తగ్గించడం సరైన పద్ధతి కాదు

- జీవో నంబర్ 1181 రద్దు చేయాలి

నారాయణఖేడ్:మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇప్పటికే అందుతున్న జీతాలను తగ్గించడం సరైన పద్ధతి కాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నంబర్ 1181ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు.మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చిరంజీవి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి వేతనాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచి, జీవో నంబర్ 1181ను రద్దు చేయకపోతే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిరంజీవి హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ్, సోయల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ శివాలయంలో వరుణ యాగం

- సమృద్ధిగా వర్షాలు కురవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

- రైతులకు సాగునీరు, ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థన

మీడియా టుడే, చిలుకానగర్, అక్టోబర్ 17:

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చిలుకానగర్ శివాలయంలో వరుణ యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, వరుణ దేవుడి ఆశీస్సులతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవాలని ప్రార్థించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని, పంటలు బాగా పండి వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.చెరువులు, కుంటలు నీటితో కళకళలాడాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసు ఉత్తమ సేవా పతకం అందుకున్న సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి

డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్ చేతుల మీదుగా పతకం అందజేత.

అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్



సూర్యాపేట, అక్టోబర్ 17. మీడియా టుడే :

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు--2026 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా పురస్కారాల్లో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డికి పోలీసు ఉత్తమ సేవా పతకం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ సీవీ ఆనంద్ ఐపీఎస్ డీజీపీ కార్యాలయంలో రవీందర్ రెడ్డికి పతకాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ ఐపీఎస్ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డిని అభినందించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు విలువైన సేవలు అందించారని, విధి నిర్వహణలో చూపిన అంకితభావం, కృషి అభినందనీయమని కొనియాడారు.

సుదీర్ఘ పోలీసు సేవలకు గుర్తింపు.

అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 1992 సంవత్సరంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీసు శాఖలో నియామకమై, పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో తొలి పోస్టింగ్‌లో విధులు నిర్వహించారు. అనంతరం 2007లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఎస్ఐ, సీఐ హోదాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొందిన అనంతరం సీఐడీ విభాగంలో విధులు నిర్వహించారు. 2021లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది వికారాబాద్ జిల్లాలో అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ డీసీపీగా, నిజామాబాద్‌లో, సికింద్రాబాద్ రైల్వే విభాగంలోనూ వివిధ హోదాల్లో సేవలందించారు. పోలీసు శాఖలో మూడు దశాబ్దాలకు పైగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనకు పోలీసు ఉత్తమ సేవా పతకం లభించడం పట్ల సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పోలీసు శాఖకు గౌరవం తీసుకొచ్చిన అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డికి జిల్లా ఎస్పీ మరోసారి అభినందనలు తెలిపారు.

స్వీయ గణనతో సమయం ఆదా, కచ్చితమైన జనాభా వివరాల సేకరణ

జనాభా గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి - రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 17.

జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరిసూచించారు.శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు జనాభా గణన రెండో దశ (ూశీజూబశ్రీఖ్ఱఅశీఅ జుఅబఎవతీఖ్ఱఅశీఅ)పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, జనాభా గణన నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగాభారతి హోళీ కేరిమాట్లాడుతూ, జనాభా గణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ, గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. రెండో దశలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.స్వీయ గణనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సంబంధిత యాప్‌లో ముందుగానే నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వీయ గణన పూర్తయిన అనంతరం ఎన్యూమరేటర్లు సంబంధిత కుటుంబాలను సందర్శించి, నమోదు చేసిన వివరాలను పరిశీలించాలని, అవసరమైన చోట సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎన్యూమరేటర్ల పని భారం తగ్గడంతోపాటు ప్రజల సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు.జిల్లా జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్దేశిత సమయంలో స్వీయ గణన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.క్షేత్రస్థాయి పరిశీలనతో వివరాల కచ్చితత్వంగతంలో నిర్వహించిన హౌస్‌లిస్టింగ్ ఆపరేషన్ లో సేకరించిన వివరాలను ఆధారంగా తీసుకొని, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె సూచించారు. జనాభా పెరుగుదల, కొత్త నిర్మాణాలు, వలసలు, గుర్తింపునకు నోచుకోని నివాసాలు, సంస్థాగత గృహాలు, ఖాళీ గృహాలు తదితర అంశాలను



పరిశీలించి, సంబంధిత వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. ఇళ్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీపీఓ గీత, చార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

అక్కపై అపారమైన ప్రేమ 10 అడుగుల బతుకమ్మ అంకితం

వేలాది పాత నాణాలతో అద్భుత బతుకమ్మ రూపకల్పన

అక్క సంధ్యరానికి ఆప్యాయతకు నిలువెత్తు రూపం

అక్క అనురాగానికి రామకోటి రామరాజు అపురూప కానుక

సద్దుల బతుకమ్మ సందర్భంగా వినూత్న బతుకమ్మ



గజ్వేల్ అక్టోబర్ 17మీడియా టూ డే

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వినూత్న ఆలోచనతో 10 అడుగుల నిలువెత్తు భారీ బతుకమ్మను వేలాది పాత నాణాలను ఉపయోగించి అద్భుతంగా రూపొందించారు. ఈ ప్రత్యేక బతుకమ్మను తన తోబుట్టువైన అక్క సంధ్యారాణికి అంకితం చేసి, ఆమెపై తనకున్న అపారమైన ప్రేమను చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా భార్యతో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ అక్కపై తనకున్న ప్రేమను మాటల్లో పూర్తిగా వర్ణించలేనని అన్నారు. తోబుట్టువుల అనుబంధం ఎంతో పవిత్రమైనదని, జీవితంలో అక్క స్థానం ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. అక్క ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు ఎన్ని చెప్పినా తక్కువేనని భావోద్వేగంగా తెలిపారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, అలాంటి పవిత్రమైన పండుగ సందర్భంగా తన అక్కకు గుర్తుండిపోయే కానుక అందించాలనే ఆలోచనతో ఈ 10 అడుగుల భారీ బతుకమ్మను రూపొందించినట్లు తెలిపారు. వేలాది పాత నాణాలను ఉపయోగించి ప్రత్యేకంగా తీర్చిదిద్దానని తోబుట్టువుల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 17.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట రోడ్డు, శాంతినగర్ వద్ద కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ జయదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో

మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, విఠల్, మోహన్, చక్రపాణి, కసిని చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

టి.ఎన్.జి.ఓ. యూనియన్, అన్ని శాఖల ఉద్యోగుల ఆటపాటలతో సందడిగా మారిన ప్రాంగణం

గౌరమ్మకు పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్ సంగీత



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 16.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంగారెడ్డి కలెక్టరేట్‌లోని అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంగీత గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి సంప్రదాయబద్ధంగా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. పాటలకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు నృత్యాలు చేస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు ఒకచోట చేరి పండుగను సామూహికంగా జరుపుకోవడంతో కలెక్టరేట్‌లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ వేడుకల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా " లలితాదేవి, టి జి ఓ జిల్లా అధ్యక్షులు డా ' వైద్యనాథ్ , టి జి ఐ ఐ సి మాజీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,జిల్లా టి.ఎన్.జి.ఓ. అధ్యక్షులు,మహిళా నాయకులు, కార్యవర్గం సభ్యులు ,కలెక్టరేట్‌లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు , సిబ్బంది సాంస్కృతిక సారథి కళాకారులు, కలెక్టరేట్ సమీప కాలనీ మహిళలు పాల్గొన్నారు.

నాచారం డివిజన్‌లో రూ.2.11 కోట్లతో అభివృద్ధి పనులు

రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన

- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్

మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 17:



నాచారం డివిజన్ 21 పరిధిలో రూ.2.11 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ రోడ్ల నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.కాలనీల వారీగా నిధుల కేటాయింపు:

– దుర్గానగర్, బాబానగర్ బై లైన్ రోడ్లకు రూ.44.90 లక్షలు.– హనుమాన్ నగర్, బాబానగర్ కాలనీ (ఎస్ ఫ్యాక్టరీ) రోడ్లకు రూ.42.80 లక్షలు.– రామిరెడ్డి నగర్ కాలనీ రోడ్లకు రూ.44.30 – కార్తికేయ నగర్ కాలనీ రోడ్లకు రూ.44.90 లక్షలు.– గాంధీనగర్ కాలనీ రోడ్లకు రూ.34 లక్షలు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆయా కాలనీల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈ సాయి పృథ్వి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోహెడలో అసలేం జరుగుతోంది. ?

వారసంత లేని రోజున తైబజార్ వసూళ్లకు ఎవరు అనుమతిచ్చారు ?

-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండల కేంద్రంలో పూర్వీకుల కాలం నుంచి ప్రతి ఆదివారం వారసంత నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, అలాంటి చోట శనివారం రోజున కూడా వారసంత పేరుతో పూల దుకాణాల వద్ద తైబజార్ డబ్బులు వసూలు చేయడం ఏమిటని బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం ప్రశ్నించారు.వారసంత నిర్వహించని రోజున వ్యాపారుల నుంచి తైబజార్ రుసుములు వసూలు చేయడానికి ఎవరు ఆదేశాలు ఇచ్చారు? కాంట్రాక్టర్‌కు ఏ నిబంధనల ప్రకారం ఈ అధికారం కల్పించారు? ఈ వ్యవహారంపై గ్రామ పంచాయతీ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ నిబంధనలకు, కాంట్రాక్టు ఒప్పందంలోని షరతులకు విరుద్ధంగా వసూళ్లు జరిగాయి అనుమతి లేని రోజున వసూళ్లు చేసారు కాబట్టి సదరు కాంట్రాక్టుపై చర్యలు తీసుకోవడంతో పాటు, కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారువసూళ్ల వెనుక ఎవరి ప్రమేయం ఉంది?వారసంత లేని రోజున కూడా తైబజార్ వసూళ్లు చేయడానికి బాధ్యులెవరు, ఈ వసూళ్లకు ఎవరు సహకరించారు,వసూలైన డబ్బులు ఎవరికి చేరుతున్నాయి? ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు.ఈ అంశంపై బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రైతులు, చిరు వ్యాపారుల కష్టార్జితాన్ని ఇష్టానుసారంగా వసూలు చేసేందుకు ఎవరికి అధికారం లేదన్నారు.

చిన్నంబావి మండల కేంద్రంలో మౌలిక వసతులు కరువు!

మూత్రశాలలు లేవు.. మరుగుదొడ్లు లేవు!

17 గ్రామాల ప్రజలకు తప్పని ఇబ్బందులు -- అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి



చిన్నంబావి మీడియా టుడే : అక్టోబర్ 17 వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే సంతకు వచ్చే ప్రజలకు కనీస మౌలిక వసతులు లేక తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న సుమారు 17 గ్రామాల ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోళ్ల కోసంవస్తుంటారు. అయితే సంత ప్రాంగణంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.సంత రోజుల్లో వ్యాపారులు, రైతులు,కొనుగోలుదారులతోప్రాంతమంతా రద్దీగా మారుతుంది. గంటల తరబడి సంతలో గడిపే ప్రజలకు కనీస వసతులు అందుబాటులో లేకపోవడం ఆవేదన కలిగిస్తోంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంత ప్రాంగణంలో తగిన పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటుచేయాల్సిఅవసరం ఉంది.మహిళలు, వృద్ధులకు మరిన్ని ఇబ్బందులుమరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.అధికారులు స్పందించాలిచిన్నంబావి మండల కేంద్రంలోని నిత్య అవసరాల కోసం వచ్చే ప్రజలకు శాశ్వతమూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు తాగునీరు,పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి వారం వేలాది మంది అవసరాల కోసం వచ్చే సంతలో మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీవెంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం లిలిఅన్ని దానాల కన్నా అన్నదానం మిన్నమీడియా టుడే ఎర్రుపాలెం: దానధర్మాలు ధార్మిక చింతన కలిగిన ప్రతి ఒక్కరూ సాటి మానవునికి సాయం చేయడం మానవ ధర్మం అన్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి సహకారంతో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు బొబ్బ కృష్ణ ప్రసాద్,ఎల్వి నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా మొర్సుమల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి నాగేశ్వరరావు చిట్టి కుమారీ దంపతులు వారి కుమారుడు విష్ణువర్ధన్ కుమార్తె సంధ్య ల వితరణతో అన్నదానం చేసినట్టు వారు తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహకరిస్తే ప్రతిరోజు వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్నదానం చేయటం వలన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబాలుపై ఉంటాయన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్ప దానం అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, ఉపాధ్యక్షులు గిరిజాలక్ష్మి, ఇమ్మిడి ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్,కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతాకిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలా కృష్ణ, మాజీ ఈవో విష్ణుమూర్తి, చొప్పవరపు శ్రీనివాసరావు, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

పాటలు, నృత్యాలతో హోరెత్తిన నిర్మల్ కోర్టు..

బతుకమ్మ వేడుకల్లో న్యాయమూర్తులు,

న్యాయవాదుల సందడి



నిర్మల్ పట్టణం: (మీడియా టుడే సబ్ ఎడిటర్ విలాస్)అక్టోబర్ 17,2026

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాణి, సబ్ జడ్జి రాధిక, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవిష్య, అదనపు సివిల్ జడ్జి నిఖిత పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాణి, సబ్ జడ్జి రాధిక, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవిష్య, అదనపు సివిల్ జడ్జి నిఖిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, ఆడపడుచులు జరుపుకునే ఈ పండుగ ప్రకృతితో మానవ సంబంధాన్ని చాటిచెబుతుందని అన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ద్వారా సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని తెలిపారు.అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు సమాజంలో న్యాయ పరిరక్షణకు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు,సిబ్బంది బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. పాటలు, ఆటలతో కోర్టు ప్రాంగణం సందడిగా మారింది. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అందరూ ఉల్లాసంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అమర్‌నాథ్, జనరల్ సెక్రటరీ విశాల్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శుభకరన్‌తో పాటు న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోస్టర్.పాయింట్లుసవరించకపోతే సమరమే

?న్యాయమైనరోస్టర్.పాయింట్ల కేటాయింపుజరిగేవరకుఉద్యోగ నోటిఫికేషన్లునిలిపివేయాలి


ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుంతేటి వీరభద్రం



?నేలకొండపల్లి అక్టోబర్ 17 మీడియా టుడే ప్రతినిధి ?గత18నెలలుగామాల సామాజిక వర్గానికి జరుగుతున్న తీవ్ర అన్యాయం, నష్టాలపై ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుంతేటి వీరభద్రం తీవ్రఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధితోమాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రోస్టర్ విధానం వల్ల ఎస్సీగ్రూప్-3పరిధిలోని26 కులాల(మాల సామాజిక వర్గం) నిరుద్యోగులు,విద్యార్థులకు తీవ్ర అన్యాయంజరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, మొదటి 20 రోస్టర్ పాయింట్లలోకనీసం 2 రోస్టర్ పాయింట్లను ఎస్సీ గ్రూప్-3కికేటాయించేలా జీఓలోమార్పులుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.?ఇప్పటికే జరిగిన ఉద్యోగ నియామకాలు,విద్యా ప్రవేశాల్లో ఎస్సీగ్రూప్-3కిజరిగిన ప్రాతినిధ్య లోటును ప్రత్యేకంగా సమీక్షించి, తగిన పరిహార చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు .?జోనల్ ఱ క్యాడర్ వారీ రిజర్వేషన్లు నూతన జోనల్ వ్యవస్థ.క్యాడర్ ప్రాతిపదికన రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లనుశాస్త్రీయంగా ఏర్పాటు చేయాలని వీరభద్రం కోరారు. అప్పటివరకు ?నోటిఫికేషన్ల నిలిపివేయాలనిరోస్టర్ విధానంలోతగిన సవరణలు పూర్తయ్యే వరకు రాష్ట్రంలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటినీ తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు.?భవిష్యత్ పోరాట కార్యాచరణ?వినతిపత్రాల సమర్పణగ్రామ సర్పంచ్ నుండి ఎంపీలు, ఎమ్మెల్యేలవరకు, పంచాయతీ కార్యదర్శి, ఎంఆర్ఓ, ఆర్డీవోలనుండి జిల్లా కలెక్టర్ల వరకు ప్రజాప్రతినిధులు, అధికారులందరికీవినతిపత్రాలు అందజేస్తా మనీ ఆయన చెప్పారు.?ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల వద్ద ధర్నామాల ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల ముందు100నుండి 200 మందితో శాంతియుత ధర్నాలు, ప్రెస్ మీట్లు నిర్వహించి,ముఖ్యమంత్రికి లేఖలు రాయించేలా ఒత్తిడి తెస్తాం.?గ్రామ స్థాయిలో అవగాహనరాబోయే సెలవుల్లో విద్యార్థులు,నిరుద్యోగులు, ఉపాధ్యాయులు,ఉద్యోగులందరూ గ్రామాల్లో ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ వల్ల జరుగుతున్న అన్యాయంపై చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.?గవర్నర్,రాష్ట్రపతికి నిరసన వేలాదిగాపోస్ట్ కార్డుల ద్వారానిరసన లేఖలు పంపాలన్నారు .?జిల్లా స్థాయి యూనివర్సిటీ,జిల్లా కేంద్రాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థులు, ప్రజాసంఘాలను ఏకం చేస్తూ భారీ సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు.?"నో రోస్టర్ - నో ఓటు" నినాదంతో గ్రామ స్థాయి వరకు మాల సామాజిక వర్గాన్ని పూర్తిగా చైతన్యపరుస్తా మన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల లోపు రోస్టర్ సవరించకుంటే, ప్రజాస్వామ్యవాదులను కలుపుకొని అధికార కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తాం. అంతేకాకుండా, రాబోయే ఖైరతాబాద్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ, మాల సామాజిక వర్గం ఐక్యతను,నిరసన సత్తాను చాటుతామని వీరభద్రంహెచ్చరించారు.

శ్రీవెంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



మీడియా టుడే ఎర్రుపాలెం: దానధర్మాలు ధార్మిక చింతన కలిగిన ప్రతి ఒక్కరూ సాటి మానవునికి సాయం చేయడం మానవ ధర్మం అన్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి సహకారంతో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు బొబ్బ కృష్ణ ప్రసాద్,ఎల్వి నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా మొర్సుమల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి నాగేశ్వరరావు చిట్టి కుమారీ దంపతులు వారి కుమారుడు విష్ణువర్ధన్ కుమార్తె సంధ్య ల వితరణతో అన్నదానం చేసినట్టు వారు తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహకరిస్తే ప్రతిరోజు వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అన్నదానం చేయటం వలన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారి కుటుంబాలుపై ఉంటాయన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్ప దానం అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, ఉపాధ్యక్షులు గిరిజాలక్ష్మి, ఇమ్మిడి ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్,కార్యదర్శి ఎల్వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతాకిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలా కృష్ణ, మాజీ ఈవో విష్ణుమూర్తి, చొప్పవరపు శ్రీనివాసరావు, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల

తెలంగాణ సర్కార్, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి!

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 17): ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కరోనా సమయంలో ప్రాణాలను సైతం చెక్క చేయకుండా, విధులు నిర్వహిస్తే దక్కిన ఫలితం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వ్యవస్థన, రాజకీయ ప్రతినిధులకు రెండేసి, మూడేసి పింఛన్ల అవసరమా ?సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు వస్తుందన్నారు.ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) వైద్య సిబ్బంది తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, బిజ్జా శ్రీనివాసులు, మారేడు శివశంకర్, మాట్లాడుతూ, రాజకీయ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ప్రతినిధులుగా 1,2,3, సార్లు ఎన్నికైతే పింఛన్లు ఇస్తారు, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యం చేస్తే దక్కిన ఫలితమే కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ వ్యవస్థను ఇప్పటికైనా పర్మెంటు చేయరా అని ప్రశ్నించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్‌హెచ్ఎం సిబ్బంది పోరాటానికి ఏఐటీయూసీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు1. ఉద్యోగాల క్రమబద్ధీకరణ: ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలి.2. వేతనాల పెంపు: సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఎన్‌హెచ్ఎం కేడర్ ఉద్యోగికి 100 శాతం గ్రాస్ జీతం అందించాలి.3. కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం: మూడేళ్లకోసారి బదిలీ చేసే విధానాన్ని రద్దు చేసి, బదిలీ అయిన ఉద్యోగులను పాత స్థానాల్లో నియమించాలి. జి.ఓ. 1195ను పునఃపరిశీలించాలి.4. సర్వీసు ప్రయోజనాలు బదిలీ అయిన ఉద్యోగుల సర్వీసు వివరాలను స్టేట్ హెల్త్ సొసైటీ () నుంచి సేకరించి, వారికి రావాల్సిన ప్రయోజనాలు కల్పించాలి.5. లిజీతాల చెల్లింపు:లి ప్రతి నెల 5వ తేదీలోపు ఎన్‌హెచ్ఎం సిబ్బందికి జీతాలు చెల్లించాలి.6. లిఇంక్రిమెంట్లు, బోనస్:లి ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్‌తో పాటు 8 శాతం లాయల్టీ బోనస్ అందించాలి. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలి.7. లిప్రసూతి సెలవులు:లి మహిళా ఉద్యోగులకు కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.8. లిఉద్యోగ భద్రత:లి ఉద్యోగులను తొలగించే సందర్భంలో వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తుల జేఏసీ, అధ్యక్షులు డాక్టర్ బాలకృష్ణ, కార్యదర్శి డాక్టర్ డి, కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జగన్ ఉపాధ్యక్షులు, డాక్టర్ మహతి, డాక్టర్ సంధ్యారాణి, హైమావతి ఎన్ హెచ్ ఎం, సిబ్బంది పాల్గొన్నారు,



తెలంగాణరైతుసంఘంజాతీయ మహాసభలనుజయప్రదంచేయండి

స్థానికసమస్యలపైపోరాటాలనుఉధృతంచేయాలి

సిపిఐ(ఎం)కేంద్రకమిటీనాయకుడు తమ్మినేని వీరభద్రం



నేలకొండపల్లి అక్టోబర్17 మీడియా టుడే ప్రతినిధి నవంబర్15,16,17,18వ తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ నాయకులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు వివిధ సమస్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. తొలుత స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యకర్తలు నిత్యం అధ్యయనం చేయాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రజలను ఉద్యమ బాట పట్టించాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలతో చర్చించి ఉద్యమ కార్యచరణ రూపొందించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో రైతులకు అవసరమైన 24 గంటల విద్యుత్ సరఫరాకు బదులుగా కేవలం 12 గంటలు మాత్రమే ఇస్తున్నారని పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలో 24 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తున్నారని కార్యకర్తలు చెప్పిన విషయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై స్థానిక మంత్రి అందుబాటులో ఉన్నాడా లేడా అనే విషయంపై పత్రికల ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న రైతులకు 24 గంటల విద్యుత్తు అందించకపోవడంపై పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అధికారుల ప్రమేయం లేకుండా అంతా తానే జోక్యం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాత్రమే పథకాలను అందిస్తూ నిజమైన నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పార్టీ కార్యకర్తలు తమ్మినేని దృష్టికి తీసుకొచ్చారు. తద్వారా సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. పాలేరు పాత కాలువ నీటిని ఇటీవల విడుదల చేసిన అవి చివరి ఆయకట్టు వరకు సరఫరా లేక రైతులు సాగు చేసిన వందలాది ఎకరాలలో వరి పంట నిలువునా ఎండిపోతున్నాయని ఆచర్లగూడెం గ్రామానికి చెందిన రైతు పార్టీ కార్యకర్త అమరబోయిన బిక్షం తమ్మినేనికి విన్నవించారు. పాలేరు పాతకాలవకు సరిపడా నీటిని అందించి ఆయకట్టు చివరి భూములలో రైతులు సాగుచేసిన వరి ఎండిపోకుండా కాపాడాలని కోరారు. స్థానికంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులతో తాను కూడా మాట్లాడతానని స్థానికంగా పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు ఆందోళనకు పోనుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 15న నల్లగొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం జాతీయ మహాసభలకు పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని మహాసభల జయప్రదం కోసం గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి సంఘం జాతీయ నాయకులతో పాటు 2000 మంది వ్యవసాయంలో అనుభవం కలిగిన నిపుణులైన రైతు సోదరులు హాజరవుతున్నారన్నారు. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలలో రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ సుదర్శన్ రావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటాచారి, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, బొడ్డు మధు, మోటాపురం, అనాసాగరం సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, మందడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, గుగులోతు వీరు నాయక్, కె.వి చారి, వల్లూరుపల్లి లక్ష్మీనారాయణ, సిరికొండ నాగేశ్వరరావు, అమరబోయిన బిక్షం, తెల్లమేకలు శేషబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె బాట పట్టిన పట్నం జనం!

ఆడపడుచుల రాకతో పల్లెల్లో పండుగ సందడి

సద్దుల బతుకమ్మకు ముస్తాబైన గ్రామాలు.. అభివృద్ధి పనులతో కొత్త కళ!





జగదేవ్‌పూర్, అక్టోబర్ 17 (మీడియా టుడే): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ పల్లెలు కొత్త కళను సంతరించుకుంటున్నాయి. ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారాల కోసం పట్నాలకు వెళ్లిన వారంతా సొంతూళ్ల బాట పట్టడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. ఆడపడుచుల రాకతో ఇళ్లన్నీ బంధుమిత్రుల పలకరింపులతో కళకళలాడుతున్నాయి.పట్నం నుంచి పల్లెకు.. పండుగ కోసం పరుగులు!ఏడాదంతా వివిధ పనులతో పట్టణాల్లో బిజీగా గడిపే ప్రజలు బతుకమ్మ పండుగ కోసం స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, చిన్ననాటి స్నేహితులతో కలుసుకుంటూ ఆనందంగా గడుపుతున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది.పూల సోయగాలతో బతుకమ్మ ముస్తాబు!గేడు, గునుగు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. కొత్త దుస్తులు ధరించి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆటపాటలు, కోలాటాలు, బతుకమ్మ పాటలతో పల్లెల్లో సందడి నెలకొననుంది.అభివృద్ధి పనులతో గ్రామాలకు కొత్త కళ!బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివిధ గ్రామాల్లో సర్పంచులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామ వీధుల్లో లైట్ల ఏర్పాటు, మరమ్మతులు, చెరువు కట్టల వద్ద అవసరమైన పనులు చేపడుతూ పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాలకు వచ్చే ఆడపడుచులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను మెరుగుపరుస్తున్నారు. దీంతో గ్రామాలు మరింత అందంగా మారుతూ పండుగ శోభను సంతరించుకుంటున్నాయి.అనుబంధాలకు ప్రతీక.. బతుకమ్మ పండుగ!బతుకమ్మ పండుగ పూలను పూజించడంతో పాటు కుటుంబ బంధాలను బలోపేతం చేసే వేడుకగా నిలుస్తోంది. పట్నాలకు వెళ్లిన వారిని సొంతూళ్లకు రప్పిస్తూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఆడపడుచుల రాకతో పల్లెల్లో ఆత్మీయతలు వెల్లివిరుస్తుండగా, సద్దుల బతుకమ్మ వేడుకల కోసం గ్రామాలు ముస్తాబవుతున్నాయి.

గరుడ సేవకుబయలుదేరిన వెంకటేశ్వర స్వామి



నేలకొండపల్లి అక్టోబర్ 17 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లిదసరాఉత్సవాల సందర్భంగాశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కల్యాణం అనంతరం. శనివారం వెంకటేశ్వర స్వామి గరుడ సేవకు బయలు దేరారు.ఈ కార్యక్రమంలో పూజారితూపు రాణి మధుసూదనాచార్యులు గ్రామస్తులు మైస శంకర్. వెంకటేశ్వర్లు. తదితరులుపాల్గొన్నారు

సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మ వారు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 17



యాదాద్రి భువనగిరి జిల్లా ఓలిగొండ మండల కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో వె లిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి ముగ్గురమ్మలు వెలిసిన ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారని సరస్వతి దేవి అవతారంలో అలంకారణచేసి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం త్రిశక్తి ఆలయంలో వెలసిన మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవారలని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవార్లకు అభిషేకం లలిత పారాయణం లక్ష పుష్పార్చన చతుష్టపూజ పల్లకి సేవ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏడో రోజు సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్ శర్మ అనురాధ మనోహరి శ్రీనివాస్ గుప్త ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ప్రమోద్ కుమార్ రాకేష్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవాని అమ్మవారి పూజలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 17:

చందానగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానికంగా కొలువుదీరిన దుర్గామాత మండపాన్ని సందర్శించి ,ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అర్చనలు కార్యక్రమాలలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.జగన్మాత అయిన దుర్గాదేవి కృపాకటాక్షాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,
స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 17:




శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ రోజు పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. విశాఖపట్నం నుండి విచ్చేసిన దీపికా బృందం కర్ణాటక గాత్ర కచేరి ఎంతగానో అలరించింది. గణపతి తాళం, అఖిల లోక పావని, శ్రీ లలిత, నవదుర్గ, తీరు తీరు జవరాల మొదలైన కీర్తనలను ఆలపించారు. వర్ణ డాన్స్ అకాడమీ నాట్య గురువులు స్మిత మాధవ్ మరియు భార్గవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో మాంటెక్, జతిస్వరం, శారదే, క్షీరాభి కన్యకకు, అష్టలక్ష్మి, అంశాలను అమృత, కుమారి ఇషా, యశస్వినీ, గీత హన్సిక, గీన కమాలిక, సహన, రిషిక లు ప్రదర్శించి మెప్పించారు. .

నడిగూడెం మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

- బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ డిమాండ్

నడిగూడెం, అక్టోబర్ 17. మీడియా టుడే:



: ఎల్ నినో ప్రభావంతో సరైన వర్షాలు కురవక, విద్యుత్ సమస్యలు, సాగునీటి కొరతతో పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు అల్లాడిపోతున్నారని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు . నడిగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నడిగూడెం మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే, నేడు పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.పంటలు ఎండిపోతున్నాయి.. రైతులు కన్నీరు పెడుతున్నారు.. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం లేదా? అని ప్రశ్నించారు. గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకొని సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమైంది.కళ్లముందే నీళ్లు వృథాగా పోతుంటే.. మన రైతులు మాత్రం సాగునీటి కోసం అల్లాడాల్సిన దుస్థితి ఎందుకు? అని నిలదీశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ కార్మికుడు బాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 17):

అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ విధులు నిర్వహిస్తూ కరెంటు షాక్ గురై మరణించిన బాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని
సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వము చేయాల్సిన ఇన్సూరెన్స్ చేయకపోవడంతో ఇన్సూరెన్స్ రాకుండా పోతుందని,వెంటనే డిపిఓ అన్ని గ్రామ పంచాయతీలలో కార్యదర్శిలకు చెప్పి ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు.అచ్చంపేట మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల వెంకటేష్ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాన్ని సందర్శించి మరణించిన కార్మికుడు బాలయ్య భౌతిక గాయానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. గ్రామపంచాయతీ కార్మికుడు విద్యుత్ షాక్కు గురై మరణించడంతో విద్యుత్ అధికారులు ఫోన్లో మాట్లాడి వారికి వచ్చే బెనిఫిట్స్ అన్నీ కూడా సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ నుండి గ్రామ సర్పంచ్ కేతావత్ లక్ష్మీ ధర్మానాయక్ తో సిఐటియు,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఫోన్లో మాట్లాడుతూ వారికి గ్రామపంచాయతీ నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరడంతో గ్రామపంచాయతీ నుండి నా వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తారని, ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఆ కుటుంబానికి దాన సంస్కరణలకు పదివేల రూపాయలు వెంటనే చెల్లిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి రవి చెప్పడం జరిగిందని . ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇల్లు పెట్టిస్తామని అదేవిధంగా కుటుంబంలో గ్రామపంచాయతీలో మరణించిన సౌటా బాలయ్య స్థానంలో వారి భార్యను తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలు ఇట్లాంటి ఇన్సిడెంట్ ఇప్పటికి రెండు, మూడు ఘటనలు జరిగాయని ఇలాంటి ఇన్సిడెంట్ జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం వారికి విద్యుత్తు సేఫ్టీ పరికరాలు, గ్రామపంచాయతీ నుండి ప్రతి కార్మికుడికి ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులు జిల్లాల్లో పనిచేస్తున్న ఇప్పటికీ గ్రామపంచాయతీలో సరైనటువంటి వేతనాలు చెల్లించడం లేదని, నేరుగా డబ్బులు తీసుకువచ్చి వారికి ఇస్తున్నటువంటి పరిస్థితి దుర్మార్గమని, డ్యూటికి రావట్లేదని, జీతాల్లో కోతలు విధిస్తూ ఇస్తుండడం సరైనటువంటి పద్ధతి కాదని, ఆన్లైన్లో ద్వారా ప్రతి కార్మికుడికి జీతాలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు సెలవులు వర్తించేలా సర్కిల్ జారీ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, వేమయ్య,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సైదులు గ్రామపంచాయతీ కార్మికులు వెంకటేష్, యాదయ్య, సాంబశివుడు, చిన్నమ్మ,నారాయణమ్మ, చంద్రమ్మ, కుటుంబీకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు జలమండలి ముందస్తు చర్యలు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్మాణ రంగ సంస్థలతో ప్రత్యేక సమావేశం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 17:

నవంబర్ 1 నుంచి డయల్-ఏ-గ్రీన్ ట్యాంకర్ సేవలకు సన్నాహాలు.తొలి దశలో రోజుకు 100 ఎంఎల్‌డీ శుద్ధి చేసిన నీటి వినియోగం లక్ష్యం.ఆన్‌లైన్ ట్యాంకర్ బుకింగ్, ట్రాకింగ్‌కు ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్. జలమండలికి సహకరిస్తామన్న క్రెడాయ్, నరెడ్కో, టీబీఎఫ్ ప్రతినిధులు.ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు, సింగూరు--మంజీరా జలాశయాలపై పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి ముందస్తు కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి, ఐఏఎస్ ఆధ్వర్యంలో క్రెడాయ్, నరెడ్కో, టీబీఎఫ్ నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.నిర్మాణ రంగం, పరిశ్రమలు, పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు తాగునీరు, భూగర్భజలాలకు ప్రత్యామ్నాయంగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని ఎండీ సూచించారు. తొలి దశలో రోజుకు 100 ఎంఎల్‌డీ వినియోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.నవంబర్ 1 నుంచి డయల్-ఏ-గ్రీన్ ట్యాంకర్ సేవలను ప్రారంభించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధి చేస్తున్నామని, ఆన్‌లైన్ బుకింగ్, ట్యాంకర్ ట్రాకింగ్ సదుపాయాలు కల్పించనున్నట్లు వివరించారు. వారం నుంచి పది రోజుల్లో ప్లాట్‌ఫామ్ సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.ఇప్పటివరకు 51 ప్రైవేట్ ఎస్టీపీలు నమోదు చేసుకున్నాయని, వాటి ద్వారా రోజుకు సుమారు 1.5 ఎంఎల్‌డీ మిగులు శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ఈ నీటిని నిర్మాణ అవసరాలకు వినియోగించడంతో పాటు సమీపంలోని ఎస్టీపీల నుంచి పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ట్యాంకర్ రవాణా ఖర్చులు తగ్గించడం, నీటి నాణ్యతా ప్రమాణాలు, సరఫరా విధానంపై త్వరలో మార్గదర్శకాలు రూపొందించనున్నట్లు చెప్పారు.రానున్న ఎనిమిది నెలలు నీటి సంరక్షణకు అత్యంత కీలకమని, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మాణ రంగం, పరిశ్రమలు, ప్రజలు సహకరించాలని ఎండీ కోరారు. జలమండలి కార్యాచరణకు పూర్తి సహకారం అందిస్తామని నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు తెలిపారు.ఈ సమావేశంలో జలమండలి ఈడీ సంతోష్, డైరెక్టర్లు నారాయణ, ప్రభు, సీజీఎంలు పద్మజ, సుజాత, క్రెడాయ్ అధ్యక్షులు జయదీప్ రెడ్డి, నరెడ్కో ఉపాధ్యక్షులు అశోక్ స్వామినాథన్, టీబీఎఫ్ ప్రతినిధి ప్రభాకర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 17):

అచ్చంపేట పట్టణంలోని రెడ్డి భవన్ లో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గామాత అమ్మవారిని టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూదేవి శరన్న నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అత్యంత పవిత్రమైన ఉత్సవాలుగా భక్తిశ్రద్ధలతో నవమి తొమ్మిది రోజులపాటు శక్తి స్వరూపిణి అయిన దుర్గామాత భక్తిశ్రద్ధలతో ఆదరిస్తారని లోక కంటకుడైన మహిషాసురుడనే రాక్షసుడిని స్మరించి, ధర్మాన్ని ప్రతిష్టించడానికి అమ్మవారు అవతరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ పండుగ జరుపుకుంటారని,ఈ నవరాత్రులలో దుర్గాదేవిని ముఖ్యంగా నవ దుర్గాల రూపంలో లేదా వివిధ అలంకారాలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ నవరాత్రుల ఉత్సవాలు ప్రజలు అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని దుర్గామాత అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,ప్రజలు, భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు,అక్టోబర్ 17

సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని వేలేరు మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ బిల్లా యాదగిరి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న 18 మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పండుగల సందర్భంగా సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల భయంగా మారిన రోడ్లు వాహనదారుల అవస్థలు


మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 17):



అచ్చంపేట పట్టణంలోని ఉప్పునుంతల వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి దగ్గర గుంతల మయంగా రోడ్డు మారడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనం దారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొందని వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి అవి కనిపించక మరింత ప్రమాదం భరితంగా మారుతున్నాయి.

వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి


ములుగు జిల్లా అక్టోబర్17(మీడియా టుడే)



వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి.తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి.వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి కలెక్టర్లకు సూచించారు.శనివారం, హైదరాబాద్ నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పశుసంవర్ధక రంగం, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారి, కార్యదర్శి డా. టీ.కే. శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు సమష్టి కృషి చేయాలని, అవసరమైన అంశాలను రాష్ట్ర స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు కూల్ రూఫ్స్‌ను ప్రోత్సహించాలిపట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. భవనాల పైకప్పులపై కూల్ రూఫ్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఉష్ణోగ్రతలను తగ్గించడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.సింగపూర్‌లో కూల్ రూఫ్స్ వినియోగం ద్వారా ఉష్ణోగ్రతలను గరిష్టంగా 3 డిగ్రీల వరకు తగ్గించగలిగినట్లు వివరించారు. 2019లోనే మున్సిపల్ చట్టంలో భాగంగా అన్ని భవనాలకు కూల్ రూఫ్స్ ఏర్పాటు చేసేలా విధానం తీసుకురావాలని నిర్ణయించినప్పటికీ, దాని అమలు ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని పట్టణాలతో పాటు ప్రధాన గ్రామ పంచాయతీల్లో కూడా ఈ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.వ్యవసాయ రంగంలో తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ప్రోత్సహించడం ద్వారా కూడా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు వివరిస్తూ.. జిల్లాలో మొత్తం 10 మండలాలు ఉన్నాయని, సాధారణ వర్షపాతంతో పోలిస్తే జిల్లాలో సుమారు 12 శాతం లోటు నమోదైందని తెలిపారు. ప్రధాన పంటలైన పత్తి, వరి, మొక్కజొన్న మోస్తరు నుంచి మంచి స్థితిలో ఉన్నాయని వివరించారు. భూగర్భజలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో విద్యుత్ డిమాండ్ 103 మెగావాట్ల నుంచి 243 మెగావాట్లకు పెరిగిందని కలెక్టర్ వివరించారు. నీటి వినియోగాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా సుమారు 26 వేల ఎకరాల్లో వరికి బదులుగా పెసరతో పాటు ఇతర పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పంటల సంరక్షణకు వ్యవసాయ శాఖ సూచనలను అమలు చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ స్థాయిల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నీరు, విద్యుత్ పొదుపుపై మరింత దృష్టి సారిస్తామని అన్నారు.జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేవని, పశుగ్రాసం తగినంత అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు జిల్లా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌కుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, విద్యుత్ శాఖ ఎస్ సి భిక్షపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై కొప్పుల స్వాతి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17



సైదాపూర్ మండల కేంద్రంలోనిగ్రామాలలోని ప్రజలకు,ముఖ్యంగా మహిళలకు, అక్కాచెల్లెళ్లకు స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని ఆరాధిస్తూ, తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం,సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్సై కొప్పుల స్వాతి మాట్లాడుతూ పండుగ వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు, మహిళలకు పలు సూచనలు మరియు జాగ్రత్తలనుజారీచేశారు.సురక్షితమైన వేడుకలు సద్దుల బతుకమ్మ రోజున మహిళలు, చిన్నపిల్లలు బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి చెరువులు, కుంటల వద్దకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు వహించాలి. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగాఉండాలి.భద్రతా ఏర్పాట్లు బతుకమ్మ ఆడే ప్రధాన చౌరస్తాలు, చెరువు ఘాట్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు మరియు నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రయాణాల్లో జాగ్రత్త పండుగ రోజుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.సహాయం కోసం అత్యవసర సమయాల్లో లేదా ఏదైనా అనుమానాస్పద స్థితి కనిపిస్తే వెంటనే 100 నంబరుకు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నంబరుకు డయల్ చేసి సమాచారం అందించాలని ఎస్సై కొప్పుల స్వాతి ప్రజలను కోరారు.తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో,మరియుఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎస్సై కొప్పుల స్వాతి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ విజ్ఞప్తి చేశారు.

రామన్నగూడెంలో డప్పు కళాకారులకు నూతన వస్త్రాల పంపిణీ



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్ 17:

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో దివంగత పుష్కారి రామ్ ప్రభాకర్ జ్ఞాపకార్థం స్థానిక డప్పు కళాకారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.లి?ఏల్పుగొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, రామ్ ప్రభాకర్ కుమారుడు పుష్కారి అనిల్ రావు, తల్లి సరోజినీ దేవి సమక్షంలో 20 మంది కళాకారులకు డ్రెస్సులను అందజేశారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్, మాజీ సర్పంచులు జిట్టబోయిన లింగయ్య, భారత శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ్లా మరియు గ్రామ పెద్దలు, డప్పు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు చేయూతనందించిన పుష్కారి రామ్ ప్రభాకర్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా డప్పు కళాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తుర్కపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

పూల పండుగతో పల్లెల్లో వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి.



సంప్రదాయ దుస్తుల్లో మహిళల ఆటపాటలు

నారాయణఖేడ్:లి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు ఉత్సాహంగా చేరి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకరకాల పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చి పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ వలయంగా నిలబడి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ జానపద గీతాల నడుమ సాగిన ఆటపాటలు గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి.బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ బంధాలకు, గ్రామీణ జీవన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని, తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతమవుతున్నాయని, మహిళలు ఒకచోట చేరి ఆనందంగా పండుగ జరుపుకోవడం గ్రామంలో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

భూపాలపల్లి లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి / మీడియా టుడే అక్టోబర్ 17

నెక్కొండ ఎస్సైకి సర్పంచుల సత్కారంభూపాలపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా చేపట్టిన రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ కూడలి అభివృద్ధి నమూనా ప్రణాళికను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుంచి బస్టాండ్ వరకు, అంబేద్కర్ జంక్షన్ నుంచి సింగరేణి గ్రౌండ్ మీదుగా కృష్ణ కాలనీ వరకు, అలాగే ఓసీ–2 మార్గంలో చేపట్టనున్న రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులపై సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ రద్దీ, విద్యుత్ లైన్లు, తాగునీటి పైపులైన్ల మార్పిడి తదితర అంశాలను పరిశీలించారు. గతంలో పరిమిత జనాభాతో ఉన్న భూపాలపల్లి పట్టణం రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్నదని అందుకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు బొగ్గు బూడిద, ఇసుక లారీలు, ఇతర భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలుచోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం రోడ్ల విస్తరణ అత్యవసరమని తెలిపారు.రోడ్ల విస్తరణకు రూ.70 కోట్లు, అమృత్ పథకం కింద రూ.23 కోట్లుపట్టణంలో రోడ్ల విస్తరణ కోసం రూ.70 కోట్లు, మౌలిక వసతుల అభివృద్ధికి

సిరి గిరి క్షేత్రంనందిగుండం దుర్గామాత ఆలయంలో మహాలక్ష్మి దేవికి విశేష పూజలు

నిర్మల్ పట్టణం: విశ్వనాథ్ పేట్: (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 17:2026



నిర్మల్ పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రం సమీపంలో కొలువుదీరిన సిరి గిరి క్షేత్రం నందిగుండం ప్రసన్న దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు కొండోజి వేంకటాచారి ఆధ్వర్యంలో ఏడో రోజు మహాలక్ష్మి అమ్మవారికి అలంకరణ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం అర్చకులు అభిషేకం, హారతి నిర్వహించి, అనంతరం పుష్పాభిషేకం చేశారు. పట్నాలు, బెల్లంతో నైవేద్యాలు సమర్పించారు.నవరాత్రుల్లో ప్రతిరోజూ భజన కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి భవానీ మాలధారులు, భక్తులు పాదయాత్రగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. సాయంత్రం గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు.

తంగేడు పూల సాక్షిగా.. తరతరాల సంస్కృతి

ప్రకృతి ఆరాధనకు, మహిళల ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ

జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు -జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా అక్టోబర్17(మీడియా టుడే)

తంగేడు పూల పసిడి కాంతులు.. గునుగు పూల రంగుల సోయగాలు.. తీరొక్క పూలను పొందికగా పేర్చే చేతులు.. బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా కదిలే అడుగులు.. పల్లె జీవనాన్ని పలకరించే పాటలు.. ఇవన్నీ కలగలిసిన పూల సంబరం బతుకమ్మ. ప్రకృతిని ప్రేమిస్తూ, పూలలో దైవాన్ని దర్శిస్తూ, బంధాలను పెనవేసుకునే ఈ పండుగ తెలంగాణ జీవన సౌందర్యానికి అద్దం పడుతుందని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు.పూలనే దైవస్వరూపంగా పేర్చి ఆరాధించే విశిష్ట సంప్రదాయం బతుకమ్మ సొంతమని కలెక్టర్ తెలిపారు. అనేక సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలకు నిలయమైన తెలంగాణలో ఈ పూల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నేలతో, నీటితో, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసే బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తోందని వివరించారు.తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలను రంగుల వరుసలుగా పేర్చడంలో మహిళల కళాత్మకత ఉట్టిపడుతుందన్నారు. ఒక్కో పువ్వును జాగ్రత్తగా అమర్చుతూ బతుకమ్మకు అందమైన రూపమిచ్చే తీరు వారి ఓర్పుకు, అభిరుచికి, సృజనాత్మకతకు నిదర్శనమని పేర్కొన్నారు. పూల సేకరణ నుంచి బతుకమ్మను సిద్ధం చేసే వరకు ఇంటిల్లిపాదీ కలిసి పాల్గొనడం కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుందన్నారు.బతుకమ్మ పాటల్లో తెలంగాణ పలుకుబడి, పల్లె జీవితం, కుటుంబ అనుబంధాలు, తరతరాల అనుభవాలు వినిపిస్తాయని కలెక్టర్ తెలిపారు. మహిళలంతా వలయంగా చేరి, చప్పట్లు చరుస్తూ, గొంతు కలిపి పాడే పాటలు మన మౌఖిక సాహిత్య సంపదకు నిదర్శనమన్నారు. అమ్మమ్మలు, నానమ్మలు పాడిన పాటలను చిన్నారులకు నేర్పించడం ద్వారా భాషా సొగసును, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.పుట్టింటికి చేరిన ఆడబిడ్డలతో ఇళ్లలో సందడి నెలకొంటుందని, ఇరుగుపొరుగు మహిళల ఆత్మీయ కలయికతో వాడవాడలా పండుగ వాతావరణం వెల్లివిరుస్తుందని అన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కలిసి బతుకమ్మ ఆడటం సామూహిక ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పలకరింపుల్లో ఆప్యాయత, పాటల్లో అనుబంధం, ఆటల్లో ఉత్సాహం ఈ వేడుకకు మరింత వన్నె తెస్తాయని తెలిపారు.బతుకమ్మను పేర్చే పెద్దల పక్కన కూర్చున్న చిన్నారులు పూల పేర్లను తెలుసుకుంటారని, పాటలు వింటూ స్థానిక సంప్రదాయాలను నేర్చుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలా ప్రతి ఇంటా జరిగే పండుగ ఏర్పాట్లే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే చక్కని సందర్భాలన్నారు. సంప్రదాయాలను ఆచరించడంతోపాటు వాటి వెనుక ఉన్న భావాన్ని వివరించినప్పుడే తరతరాలకు వాటిని అందించగలుగుతామని తెలిపారు.ప్రకృతి ఒడిలో లభించే పూలతో జరుపుకునే బతుకమ్మ పర్యావరణం పట్ల బాధ్యతను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. సహజ పూలతో బతుకమ్మలను పేర్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెరువులు, జలవనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పూలను ప్రేమించే సంస్కృతితోపాటు వాటిని అందించే ప్రకృతిని పరిరక్షించే చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.పండుగ ఆనందం ప్రతి ఇంటికీ చేరాలని, పరస్పర గౌరవం, ఐక్యతతో ప్రజలంతా వేడుకలు జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బతుకమ్మ నిమజ్జన సమయంలో నీటి వనరుల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు సంతోషంగా సంబరాల్లో పాల్గొనేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.బతుకమ్మ పూల పరిమళాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, విజయదశమి అందరి జీవితాల్లో విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆకాంక్షించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

ప్రజల కష్టాల్లో అండగా.. సేవే నా రాజకీయ బలం భూక్య జంపన్న ప్రజాసేవా ప్రస్థానం

33 ఉచిత కంటి వైద్య శిబిరాలు.. 4,110 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

ప్రజల ఆశీర్వాదమే నా నిజమైన సంపద: భూక్య జంపన్న

ములుగు జిల్లా అక్టోబర్17(మీడియా టుడే)

ములుగు నియోజకవర్గంలో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 33వ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు పూర్తయిన అనంతరం ఈరోజు ప్రత్యేక బస్సుల ద్వారా లబ్ధిదారులు తమ స్వగ్రామాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా జంపన్న వారిని కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కంటి ఆపరేషన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జంపన్న మాట్లాడుతూ.. ఇప్పటివరకు ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 33 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, 4,110 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో పేదలు వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.రాజకీయమంటే పదవులు, అధికారం మాత్రమే కాదని.. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన ప్రజా నాయకత్వమని జంపన్న అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజలకు అండగా ఉండాలనే సంకల్పంతో వైద్యం, విద్య, ఉపాధి రంగాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలే తనకు అసలైన రాజకీయ బలమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమలాంటి పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి, ప్రత్యేక బస్సుల ద్వారా స్వగ్రామాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేసిన జంపన్న సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. తమ ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలిచి, తమ కంటి చూపును తిరిగి పొందేందుకు సహకరించిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని భావోద్వేగంతో



ఆశీర్వదించారు.ప్రజల కళ్లలో వెలుగు.. వారి కుటుంబాల్లో ఆనందం.. ఇదే భూక్య జంపన్న ప్రజాసేవా సంకల్పం! అధికారం కోసం కాదు.. ప్రజల ఆదరణ కోసం, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

నూకపెల్లి శ్రీ సరస్వతీ ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

మూల నక్షత్ర పూజలు - విద్యార్థులకు అక్షరాభ్యాసాలు

భక్తులతో కిక్కిరిసిన నూకపెల్లి సరస్వతి దేవి ఆలయం



జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 17

జగిత్యాల పట్టణానికి సమీపంలోని నూకపెల్లి గుట్టపై కొలువై ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి ఆలయంలో శనివారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మీనరసింహరాజు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో సరస్వతీ పూజకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. విద్య, జ్ఞానం, సంగీతం, కళలు, సాహిత్యానికి అధిదేవతగా సరస్వతీ దేవిని ఆరాధిస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా మూల నక్షత్రం రోజున అమ్మవారిని పూజించడం సంప్రదాయమని వివరించారు.ఈ ఏడాది అక్టోబర్ 17వ తేదీ శనివారం మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో సరస్వతీ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పుస్తకాలు, పెన్నులు తదితర విద్యాసంబంధ వస్తువులను అమ్మవారి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి, వారి విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని అమ్మవారిని ప్రార్థించారు.సరస్వతీ దేవిని వివేకం, జ్ఞానం, విద్య, సంగీతం, సాహిత్యానికి ప్రతీకగా భావిస్తారని అర్చకులు వివరించారు. అమ్మవారి చేతిలోని వీణ సంగీతం, కళలకు సూచిక కాగా, తెల్లని వస్త్రాలు పవిత్రతకు, హంస వివేచనా శక్తికి ప్రతీకలని తెలిపారు. నవరాత్రుల సమయంలో పుస్తకాలు, సంగీత వాయిద్యాలు, ఇతర విద్యాసంబంధ వస్తువులను పూజించడం ద్వారా విద్య పట్ల గౌరవం పెరుగుతుందని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. సరస్వతీ దేవి అనుగ్రహంతో విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో హోమం, కమలాల పూజ నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బండారి కమలాకర్ రావు, కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు, ఎలిమిల్ల సత్తయ్య, కమిటీ సభ్యులు బాపురెడ్డి, గంప రాములు, చకినం ప్రసాద్, వెన్నమనేని కృష్ణారావు, ఎన్నకుల శ్రీకాంత్, బోనగిరి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
గీసుగొండ,అక్టోబర్ 17

గీసుగొండలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్ పరిశీలించారు. గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్,మాజీ సర్పంచ్ మేకల యాకూబ్,మాజీ ఉప సర్పంచ్ పొగాకు భిక్షపతి, మాజీ వార్డు సభ్యుడు దౌడు రాజేష్, టైగర్ రాజు తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో పోలీసులు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రామడుగు మండలం శ్రీరాములపల్లికి చెందిన వేముల భూమయ్య (50)ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 475 జిలెటిన్ స్టిక్కులు, సుమారు 3,000 మీటర్ల ఫ్యూజ్ వైర్లు, రెండు కంప్రెసర్ వాహనాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సరైన లైసెన్సు, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా వ్యవసాయ బావి తవ్వకాల కోసం వీటిని వినియోగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు.జంగ ప్రసాద్ హోంగార్డ్, లోకిని శ్రీనివాస్ పి.సి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి



దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

జైస్వాల్ గార్డెన్‌లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ గౌరీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన మైసమ్మ తల్లి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 17

హైదరాబాద్, జైస్వాల్ గార్డెన్‌లోని శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం అమ్మవారు శ్రీ గౌరీ దేవి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, హోమాలు మరియు కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని



తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు. లయ కమిటీ బాధ్యులు: అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్.చీఫ్ సలహాదారులు: జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారి.కమిటీ సభ్యులు: పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి.పాల్గొన్న కాలనీ ప్రముఖులు: లక్ష్మయ్యగౌడ్, ఎ. సత్యనారాయణ, ఎన్. స్వామి గౌడ్, అంజయ్యగౌడ్, గోవర్ధన్ రెడ్డి, కె. సత్యనారాయణ, రాజమల్లు, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్, రాంచందర్ రావు, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, సంతోష్ గుప్తా తదితరులు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 17:

ఆలయ అభివృద్ధికి...గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని దుర్గామాత ఆలయ ఆవరణలో 3 లక్షల గ్రామపంచాయతీ నిధులతో నిర్మించనున్న మరుగుదొడ్ల పనులకు శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అంతకు ముందు ఆలయంలో దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకవర్గం, ప్రజల వినతి మేరకు దుర్గామాత ఆలయ ఆవరణలో అన్నదాన షెడ్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడిఓ చిరంజీవి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్లు ఏనుగుల మల్లారెడ్డి, మరిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ ప్రణయ్, నాయకులు గన్నే రాజిరెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, బెజ్జంకి మోహన్, మహేందర్, రాజశేఖర్, నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ సర్కిల్ దుర్గామాత సన్నిధిలో అన్నదానం

అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే ,అక్టోబర్ 17

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలో శనివారం రోజున స్కూల్ సర్కిల్ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా మహిళలు కుంకుమ పూజను నిర్వహించారు తొలిపూజ ను అందుకున్న దుర్గామాత ను భక్తిశ్రద్ధలతో ముంచెత్తారు అనంతరం మహా అన్నదానం ప్రారంభం చేసారు కార్యక్రమానికి కుంకుమ పూజ నిర్వహించిన మహిళలకు తీర్థ ప్రసాదాలు నిర్వహకులు అందజేశారు అన్నదానం కార్యక్రమంలో మహిళలతో పాటు 600 మంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు అనంతరం స్కూల్ సర్కిల్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,అన్నదానం.పూజ కర్చులకు , సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు

రబీకి నీరు అందించి రైతులను ఆదుకోవాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 17:

రబీకి నీరు అందించి రైతులను అందుకోవాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అసమర్థతతో విద్యుత్ సరఫరా చేయలేక...విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. తుమ్మ డి హేట్టి బ్యారేజ్ నిర్మాణం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రధాన అంశంగా పెట్టి...మూడేళ్లు గడిచిన మూడు తట్టాల మట్టి ఎత్తిపోయలేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ముందు చూపుతో కరువు సమయంలో దిగువ నుండి ఎగువకు నీరు ఎత్తిపోసేలా ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే... ఆయనకు ఎక్కడ పేరు వస్తుందో అని మేడిగడ్డకు మర్మమతులు చేపట్టలేదు. సుందిల్ల బ్యారేజ్ లను తక్షణం వినియోగంలోకి తీసుకురావచ్చని కేంద్ర జలవనరుల శాఖ నివేదిక సమర్పించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిర్లక్యంగా వ్యవహరిస్తోందన్నారు. 300 కోట్లు వెచ్చిస్తే 30 వేల కోట్ల దిగుబడి పొందవచ్చని తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడని అన్నారు. ఎన్నికల వాగ్దానాలతో ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి... పూర్తిగా విస్మరిస్తే ప్రశ్నించకూడదా అని నిలదీశారు. పంటల సాగుకు ఉదయం 6 గంటలు రాత్రి ఆరు గంటల విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, బర్కం మల్లేష్, కో అర్డినేటర్ తురగ శ్రీదర్ రెడ్డి, నాయకులు గోపి రాజిరెడ్డి, బత్తిని నాగరాజు, ఏనుగంటి రవి, మహేష్ గౌడ్, మండ రమేష్, ఆనంద్ రావు, సంతోష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

శివారు వెంకటాపూర్ లో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

పది లక్షల నోట్లతో దుర్గమ్మ అలంకరణ- అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న


మార్కుక్ అక్టోబర్ 17మీడియా టుడే:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు ఉత్సవాల్లో భాగంగా తుమ్మల ప్రవీణ్ రామ దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని వేద పండితులు శశిధర్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య సంకల్పంతో అమ్మవారికి శనివారం పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు ధనలక్ష్మి లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులను ఆకట్టుకునేలా రూ. 500 నోట్లతో రూ. 10 లక్షలతో దుర్గమ్మ దేవిని అద్భుతంగాఅలంకరించారు. నోట్ల అలంకరణ చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని అన్నదానంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుంకుమ పూజ... బోనాలు....అన్నప్రసాద వితరణ







రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 17:

రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఏడవ రోజైన శనివారం అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో... విశ్వపాలిని సేవా సమితి, చండీ పరివార్ ఆధ్వర్యంలో, మైతాపూర్ కనకదుర్గ దేవి ఆలయంలో అమ్మవారు లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బోర్నపల్లి, చింతలూరు, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లో అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా... పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. భూపతిపూర్ గ్రామంలో శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారిని మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అశోక్ నగర్ లో చిన్నారులు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో, శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి భోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు సహాయక కేంద్రాన్ని ప్రారంభించిన సురేష్ నాయక్

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 17:

ఉమ్మడి వరంగల్--ఖమ్మం--నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు సహాయక కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రారంభించారు.పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ.. కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని కోరారు. తమ తమ గ్రామాల్లో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులను గుర్తించి, వారందరూ ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి, తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాల ఫొటోకాపీలతో పాటు అవసరమైన వివరాలను అందించి ఓటు నమోదు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు నమోదు చేసుకోనీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ , మసరం రవీందర్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్



అధ్యక్షులు రాజేష్ నాయక్, పసునూరి మధుసూదన్, వెన్నం శ్రీనివాస్, మనోహర్, దూదిమెట్ల యాకేష్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన ఉప్పలయ్య, అందె మల్లయ్య, నూతనగంటి నాగరాజు, మార్గం రవీందర్, గంగాధరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


హుస్నాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మరో దసరా కానుక

మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్‌లో స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వ ఉత్తర్వులు

రెండు రోజుల క్రితం కబడ్డీ అకాడమీ.. నేడు స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించి మరో కీలక నిర్ణయం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువతసిద్దిపేట: హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో హుస్నాబాద్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అత్యాధునిక స్విమ్మింగ్ పూల్‌తో పాటు స్టేడియం సమీపంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుమతినిస్తూ ఆర్థిక శాఖ +.ూ.ఇ.చీశీ.1673, తేదీ: 17.10.2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎూఅ+) పర్యవేక్షణలో ఈ క్రీడా కేంద్రాలను నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు, క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, భద్రతతో కూడిన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకం, నిర్వహణ ఏర్పాట్లకు ప్రభుత్వం అనుమతించింది.రెండు రోజుల క్రితమే హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీ మంజూరు కాగా, తాజాగా స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా క్రీడా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో హుస్నాబాద్ ప్రాంతం క్రీడా కేంద్రంగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు వేస్తోంది.ఈ సదుపాయాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, క్రీడాకారులకు ఈతతో పాటు రోయింగ్, కనోయింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో శిక్షణ పొందేందుకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. స్థానికంగానే నాణ్యమైన క్రీడా వసతులు అందుబాటులోకి రావడం వల్ల యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు దోహదపడనుంది.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువత, క్రీడాభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



నకిలీ భూ పత్రాలు సృష్టించి విక్రయానికి ప్రయత్నించిన ఇద్దరు అరెస్ట్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర
అక్టోబర్ 17





నకిలీ భూపత్రాలు సృష్టించి వాటి ఆధారంగా స్థలాన్ని అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను కీసర పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నకిలీ పత్రాలు, నోటరీ స్టాంప్ పేపర్లు, మొబైల్ ఫోన్లు ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కీసర సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కీసర ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న సోనీ డాక్యుమెంట్ నెంబర్ 720/1982 కు సంబంధించిన పత్రాలను పరిశీలించగా రిజిస్ట్రేషన్ రికార్డులో వివరాలకు సమర్పించిన పత్రాలలోని వివరాలకు పొంతనలేదని, అసలు డాక్యుమెంట్ నాగారం గ్రామంలోని మరో ఆస్తికి సంబంధించిందని, అందులోని వివరాలను ఉపయోగించి రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 42 లో ఉన్న ప్లాట్ నెంబర్ 34 సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి శనివారం మొహమ్మద్ ఖదీర్ (ఎ2) రేగు రాజు (ఎ4) లను అరెస్టు చేసామని సిఐ తెలిపారు. స్థిరాశులు కొనుగోలు చేసే ముందు సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, యాజమాన్య హక్కులు మరియు ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని నకిలీ పత్రాలు లేదా ఆస్తి మోసాలకు సంబంధించిన సమాచారం తెలిసినవారు సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని సీఐ ఎలక్షన్ రెడ్డి సూచించారు.

పాలారం గ్రామపంచాయతీ సిబ్బందికి రూ.15 లక్షల ప్రమాద బీమా

అనంతగిరి,అక్టోబర్ 17 (మీడియా టుడే):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలారం గ్రామపంచాయతీ సిబ్బందికి రూ. 15 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా కవరేజీని శనివారం పాలారం పోస్టాఫీసులో ప్రారంభించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ఎన్నారై రవి ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.వార్డు సభ్యులకూ ప్రమాద బీమాఇదే సందర్భంగా ఎన్నారై రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులందరికీ వ్యక్తిగత ప్రమాద బీమా కల్పించేందుకు ఫౌండేషన్ చైర్మన్ బెల్లంకొండ రవి ముందుకు వచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బీమా సదుపాయాలు కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అండర్-13 సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో మహబూబ్ నగర్ జిల్లా సత్తా

-హన్మకొండలో ఘనంగా ముగిసిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు

మహబూబ్ నగర్, అక్టోబర్ 17(మీడియా టుడే):-



11వ తెలంగాణ రాష్ట్ర అండర్-13 మినీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ 2026-27 పోటీలు హన్మకొండలో ఘనంగా జరిగాయి.ఈ ఛాంపియన్ షిప్ లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల జట్లు పాల్గొనగా, మహబూబ్ నగర్ జిల్లా అండర్-13 జట్టు అద్భుత ప్రతిభ కనబరచి 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది.ముగింపు వేడుకలో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. మహబూబ్ నగర్ జట్టు క్రీడాకారులను, కోచ్ లను నిర్వాహకులు అభినందించారు.

విజయవంతమైన శాస్త్ర చికిత్స

కోదాడ (మీడియా టుడే):



నల్గొండ జిల్లా త్రిపురారం మండలానికి చెందిన ఓ జంతు ప్రేమికుడి పెంపుడు కుక్క ప్రమాదవశాత్తు కిందపడటంతో వెనుక కాలి తొడ ఎముక విరిగింది. శస్త్రచికిత్సకు అధిక మొత్తంలో ఖర్చవుతుందని తెలుసుకున్న కుక్క యజమానికి త్రిపురారం మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో ఉచితంగా శస్త్రచికిత్స చేసే అవకాశం ఉందని సూచించారు. దీంతో కుక్కను కోదాడకు తీసుకొచ్చారు.కుక్క కాలును పరీక్షించిన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిర్వహించారు. విరిగిన తొడ ఎముకలను రాడ్, ప్లేట్ సహాయంతో అమర్చి విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేశారు.పెంపుడు కుక్కకు తీవ్ర గాయమైనప్పటికీ దానిని వదిలేయకుండా, యజమానితో కలిసి కోదాడకు వచ్చి దగ్గరుండి ఉచిత శస్త్రచికిత్స చేయించడంలో చొరవ చూపిన త్రిపురారం మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రను డాక్టర్ పి. పెంటయ్య అభినందించారు. జంతువుల పట్ల ప్రేమ, వాటి ప్రాణాలను కాపాడాలనే బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని ఈ ఘటన చాటిచెప్పింది.ఈ శస్త్రచికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ సిరిపురపు సురేంద్రతో పాటు సిబ్బంది చంద్రకళ, సాగర్, రోహిత్ పాల్గొన్నారు.

తెలంగాణ లో అధికారం దిశగా కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేయాలి

భారతీయ జనతా పార్టీ రైతుల పక్షపాతి. రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా తెగిస్తాం :: బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 17

తెలంగాణలో అధికారం దిశగా కార్యకర్తలు నిబద్ధతో పనిచేయాలి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు శనివారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం హాజరైనారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ ప్రతి కార్యకర్త భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బిజెపి కార్యకర్త ఆధారంగా పనిచేస్తుందని తెలిపారు. భూత్ కమిటీ సభ్యులు పార్టీకి నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా కోరారు. భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. కేంద్ర పథకాలను పొందుతున్న వారికి కార్యకర్తలు ప్రత్యక్షంగా కలవాలని ఈ సందర్భంగా సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి ప్రతి కార్యకర్త ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.